# సర్వే వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలో ఈ నెల 9 నుంచి చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో స్వీకరించిన కుటుంబాల వివరాలను అత్యంత పకడ్బందీగా ఆన్ లైన్లో నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై పలు సూచనలు చేశారు.

2లో

తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 22, నవంబర్ 2024 | 8 పేజీలు






# కమ్యూనిస్టు కౌన్సిలర్

- నాడి పట్టి వైద్యం అందించిన ఆనాటి ఆర్ఎంపి
- ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజాప్రతినిధి
- వార్డులో కోట్లాది రూపాయాల అభివృద్ధి పనులు
- మనసున్న మారాజు మన సత్యనారాయణచారి

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -** మారుమూల పల్లెజనం గుండెల్లో తన సుస్థిర స్థానం నింపుకుని ఆర్ఎంపి వైద్యునిగా ప్రజలకు సేవ చేస్తూ పల్లెటూరు నుండి పట్టణానికి వలస వచ్చి ప్రజా సేవకుడిగా ఎన్నో విజయాలు సాధించాడితను. ఆనాటి ఆర్ఎంపి హోదాలో నాడి పట్టుకుంటే రోగమేంటో చెప్పినట్లు సత్తాకలిగిన కౌన్సిలర్‌గా ప్రతిభవంతునిగా వార్డు ప్రజల బాధలను గుర్తించి వాటి పరిష్కారం కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మకుటంలేని మహారాజు చదువుకున్న వ్యక్తిగా అందరిపట్ల సంస్కారం చూపుతూ వార్డుల్లో తలెత్తే సమస్యల పరిష్కారానికి మార్గాన్ని వెతుకుతూ కష్టాన్ని నమ్ముకుని ఏ పనినైన ఇష్టంగా చేపట్టి వార్డు ప్రజల బాగోగులపై నిత్యం ఆలోచించేవాడు. అలుపెరగని శ్రామికుడిగా ఒకప్పుడు వనంలోనే బ్రతుకుతూ గిరిజన పల్లెల్లో వైద్యాన్ని చేస్తూ బూజు పట్టిన రాజారికాన్ని దుమ్ము దులుపేందుకు రాజకీయ ఆరంగేట్రం చేసి ప్రజల బాగోగులు తెలుసుకునేలా నిత్యం కమ్యూనిస్టు కౌన్సిలర్‌గా నేటికి కొనసాగుతున్నారంటే వార్డు ప్రజల దీవెనలు కమ్యూనిజంలో రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రజాభిమానాన్ని చోరగొంటు ఎందరో మన్ననలను పొందిన మీ... మా.... మనందరి మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణచారిపై సూర్య మేజర్‌న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం.

2వ పేజీలో...

### సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా

# ప్రజాసేవకు అంకితం కావాలి

**మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి**

**ఘనంగా ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఆవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్..)**

ఖమ్మం, నవంబర్-21 : సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలని మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణను పూర్తి చేసుకున్న 263 ఏఆర్, సివిల్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) గురువారం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ హజరయ్యారు. ముఖ్య అతిథిగా హజరైన మల్టీ జోన్ -1 ఐజీపీ ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.





2లో




2లో

# డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా బి .బాబు

ఫారెస్ట్ గార్డు నుండి అంచలంచెలుగా... పదోన్నతులు పొందుతూ......

ఆది నుండే అటవీ సంపదను కాపాడడంలో బాబుకి ప్రత్యేక గుర్తింపు



## ఆర్ ఆర్ ఆర్తో అండ్ యాక్సిడెంట్ కేస్ యూనిట్ హాస్పిటల్లో సందర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే

ఖమ్మం సూర్య బ్యూరో నవంబర్ 21: ఖమ్మం నగరంలో టిఆర్ఆర్ ఆర్తో అండ్ యాక్సిడెంట్ కేస్ యూనిట్ హాస్పటల్ ను సందర్శించి డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ను భద్రాచలం ఎమ్మెల్యేతెల్లం వెంకట్ రావు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు గురువారం నాడు టి ఆర్ ఆర్ ఆర్తో అండ్ ఆక్సిడెంట్ యూనిట్ హాస్పిటల్ కు వచ్చి డాక్టర్ను ఆశీర్వదించి సన్మానించిన్నారు.



2లో

# సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలి















### మొదటి పేజీ తరువాయి

అనంతరం విధి నిర్వహణలో వివక్ష చూపమని, తమ సేవలతో దేశ ప్రతిష్ట పెంచుతామని శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ, సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల ఈరోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన బాధ్యతలు సక్రమంగా సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులు, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో బాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాలా ముఖ్యమైనదని అన్నారు.



అదేవిధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి, నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని, ఈ తొమ్మిది నెలల శిక్షణ కాలంలో నేర్చుకున్న కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. తొమ్మిది నెలల శిక్షణలో పోలీసు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వ వికాసం, లా అండ్ ఆర్డర్, ఇంటెలిజెన్స్, అంతర్గత భద్రత, క్రిమినల్ చట్టం ఐ బిఎన్ఎస్ %�డ% బిఎస్ఏ, క్రిమినల్ లా %××%, బిఎన్ఎస్ఎస్ %�డ% ఎస్-ఎల్ఎల్, నేరం, విచారణ, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్, అదేవిధంగా అవుట్‌డోర్స్ ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్, మాబ్ ఆపరేషన్‌లు, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్ %�డ% ట్రాఫిక్ డ్రిల్, ఫస్ట్ ఎయిడ్, డ్రిల్, ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 21న ప్రారంభమైన 8 వ బ్యాచ్‌లో రాచకొండ చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు -92, రామగుండం, వికారాబాద్ చెందిన సివిల్ కానిస్టేబుళు – 171 శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరడానికి సిద్ధమయ్యారన్నారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు జ్ఞాపికలు అందజేశారు. జ్ఞాపికలు అందుకున్న ట్రైనీ కానిస్టేబుళ్లు వీరే..రాచకొండ కు చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు పి. రఘు, కె. కిశోర్, రామగుండం కు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు జి. ప్రశాంత్, యం. నవీన్ కుమార్, డి. ప్రదీప్, బెస్ట్ అల్ రౌండర్ హరిష్ లు వున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా %�డ% ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రఘు, రహెమాన్, రవి, శ్రీనివాసులు, సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, డా. జీతేందర్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా బి .బాబు

### ఫారెస్ట్ గార్డు నుండి అంచలంచెలుగా... పదోన్నతులు పొందుతూ......

### ఆది నుండే అటవీ సంపదను కాపాడడంలో బాబుకి ప్రత్యేక గుర్తింపు



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని వైల్డ్ లైఫ్ డివిజన్ ఎఫ్ డి ఓ గా విధులు నిర్వహిస్తున్న బి బాబు కీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ గా ప్రమోషన్ ఉత్తర్వులు పొందారు. 1988లో డిగ్రీ చదువుతూనే అటవీ శాఖలో ఫారెస్ట్ గార్డు గా ఉద్యోగం సంపాదించారు. ఎరుపాలెం మండలంలోని గట్ల గౌరవరంలో మొదటి ఉద్యోగంలో చేరారు. 1990లో ఇల్లందులోని అటవీ ఉద్యోగుల శిక్షణలయంలో మొదటి ర్యాంకు సాధించి 1993లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా ప్రమోషన్ ని పొందారు. ఇర్లపూడి. గుండెపుడి కూసుమంచి.కల్లూరు. తిరుమల కుంట ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. అక్కడే ఫ్లైన్స్ స్క్వాడ్ గా పని కూడా చేశారు. 1996లో ఎఫ్ ఎస్ ఓ గా ట్రైనింగ్ లో సైతం అవార్డులతోపాటు ప్రశంసలను పొందారు. 2006లో డివై.ఆర్ ఓ గా పదోన్నతి పొందారు. కొత్తగూడెం డివిజన్లోని చాతకొండ సెక్షన్ లో విధులు నిర్వహించారు. సి ఎస్ ఆర్ సెంట్రల్ పార్క్ నిలబెట్టేందుకు బాబు ప్రత్యేక కృషి చేశారు. అనంతరం 2011లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా ప్రమోషన్ ని పొందారు. ఉమ్మడి రాష్ట్రంలో విఆర్ పురం, కూనవరం, వరంగల్ జిల్లాలోని తొర్రూరు ఖమ్మం జిల్లాలోని తల్లాడ రేంజ్ లో పనిచేశారు. 2017లో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ గా పదోన్నతి పొందారు. గత ఐదు సంవత్సరాలకు పైగా భద్రాచలం డివిజన్లోని పనిచేశారు. అనంతరం 2023 సంవత్సరంలో ఖమ్మం డివిజన్‌కీ ఎఫ్‌డిఓ గా బదిలీపై వెళ్లారు. 2024లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్ కీ విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 18వ తేదీన బి.బాబుకీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా అటవీ శాఖ ఉన్నంత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఓ గిరిజన కుటుంబంలో పుట్టి తను నమ్ముకున్న ఫారెస్ట్ ఉద్యోగంలోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నత స్థానానికి ఎదిగిన బాబును ఫారెస్ట్ అధికారులు సిబ్బందితో పాటు గిరిజన సంఘాలు, రాజకీయ నాయకులు, పలువురులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన గుమలాపురం

### అభినందించిన జిల్లా డిఎస్పి అబ్దుల్ రెహామాన్

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -** గత వారం తెలంగాణ యోగ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ హైదరాబాదు యందు నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన టి.వై.టి.సి.సి. ఉభయ జిల్లాల అధ్యక్షులు పట్టణ ప్రముఖ యోగ గురువు గుమలాపురం సత్యనారాయణను కొత్తగూడెం డిఎస్పీ అభినందించినారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్లా రహమాన్ మాట్లాడుతూ యోగా అనగానే ఒక్క ఆరోగ్యంగా భావిస్తారు, కానీ యోగా స్పోర్ట్స్‌లోని అథ్లెటిక్స్‌లో ఒక భాగం అన్నారు. స్పోర్ట్స్ ద్వారా సర్టిఫికెట్స్ ఉన్నత తరగతులకు, ఉద్యోగాలకు ఉపయోగపడుతుందని, యోగా అంటే ఆరోగ్యమే కాదు స్పోర్ట్స్ స్పిరిట్ కూడా కలిగి ఉంటుందని తెలిపారు. డీఎస్పీ తనను శాలువాతో సత్కరించి మొక్కను అందజేసినందుకు చాలా ఆనందిస్తూ నేషనల్ యందు కూడా మెడల్స్ సాధిస్తానని వారి యొక్క అభినందనలతో తనకు ఎంతో సంతోషం కలిగిస్తున్నదని యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ తెలియజేసినారు.



# సర్వే వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

### మొదటి పేజీ తరువాయి



జిల్లాలో సర్వే విజయవంతంగా జరుగుతోందని, అదే తరహాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్ లైన్లో ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసేందుకు చర్యలు చేపట్టబోతున్నామని చెప్పారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. కుటుంబాల వివరాలు అంశాల వారీగా ప్రత్యేక ఫార్మెట్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అంశాల వారీగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్ లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్ల పై ఉందని అన్నారు. ఒక్కొక్క ఆపరేటర్ కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్ లైన్లో లో వారి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. వివరాలను ఆన్ లైన్లో నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆన్ లైన్లో నమోదు ప్రక్రియ విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ ఆర్తో అండ్ యాక్సిడెంట్ కేస్ యూనిట్ హాస్పిటల్లో సందర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే

### మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పేదలకు నాణ్యమైన వైద్యం అందించి దినదిన అభివృద్ధి చెంది మంచి పేరు ప్రఖ్యాతను సంపాదించుకోవాలని డాక్టర్ పదవికి వెన్ని తెచ్చే విధంగా ఉండాలని అదే విధంగా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయం కల్పించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో శీలంశెట్టి వీరభద్రం తోట రామారావు పాల్గొన్నారు

# సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామి

**కార్యదర్శి వర్గంలో మరో ఆరుగురికి చోటు....**

**23 మందితో నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...**

**పలు తీర్మానాలను ఆమోదించిన 8 వ సిపిఐఎం మహాసభ..**



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్) –** భద్రాచలం పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శిగా గడ్డం స్వామి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గుప్త ఫంక్షన్ హాల్ లో సీతారాం ఏచూరి నగర్ కుంజ కృష్ణకుమారి ప్రాంగ్రాం లో జరిగిన సిపిఐఎం భద్రాచలం పట్టణ ఎనిమిదవ మహాసభ లో 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా 300 మంది ప్రతినిధుల సమక్షంలో గడ్డం స్వామిని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఏడుగురితో నూతన కార్యదర్శి వర్గం ఎన్నిక**

మహాసభలో ముఖ్యకట్టమైన కమిటీ ఎన్నిక ప్రక్రియలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మరో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సమక్షంలో భద్రాచలం పట్టణ సిపిఐఎం నూతన కార్యదర్శి వర్గం కార్యదర్శి గడ్డం స్వామి తో కలుపుకొని ఏడుగురుతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి వర్గం లో ఎంబీ నర్సారెడ్డి సున్నం గంగ బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి లో నూతన కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

**తీర్మానాలకు ఆమోదం పలికిన 8 వ మహాసభ**




మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సాధించిన విజయాలతో పాటు ఎదుర్కొన్న ఒడిదుడుకులను సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. అందులో ప్రధానంగా పట్టణాన్ని ముంపునుండి కాపాడేందుకు కరకట్ట పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతూ మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. అదేవిధంగా భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని మహాసభ తీర్మానించింది. రామాలయ అభివృద్ధిలో నిర్వాసితులు అవుతున్న వ్యాపారులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించి నష్టపరిహారం అందించాలని మహాసభ ప్రతినిధుల బృందం తీర్మానానికి ఆమోదం పలికారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధిని కేటాయించాలని ఈ మహాసభ తీర్మానించింది. వీటితోపాటు ప్రధానంగా భద్రాచలాని ఒకే పంచాయతీగా ఉంచి వెంటనే ఎన్నికలు జరపాలని తెలిపారు.

# మంత్రి తుమ్మల అనుచరుడు ప్రసాద్‌ను పరామర్శించిన తుమ్మల యుగంధర్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు, మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామవాసి దొడ్డా ప్రసాద్ ను తుమ్మల తనయుడు,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ గురువారం దొడ్డ ప్రసాద్ నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

# ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ

**ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ల వెంకట్రావు....**



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎన్ఆరవాసవి అసోసియేషన్ యుఎస్ఏ, 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాలప్రాంగణంలో కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు బట్టనీ కార్యక్రమము నిర్వహించారు. గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ పెళ్ళాం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు ..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, భద్రాచలం డివిజనల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కె దామోదర్ పాల్గొని ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం, వారు మాట్లాడుతూ ,అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలు, 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారం అభినందనీయమని కొనియాడినారు. గిరిజనప్రాంతాల్లో అన్ని విభాగాల ప్రత్యేక నిపుణులతో వైద్యశిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. అనంతరం, ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూకంటి వైద్యశిబిరానికి హాజరైన వారిలో 650 మందికి బ్యాచ్ల వారీగా కంటి ఆపరేషన్లు 'పుష్పగిరి కంటి ఆసుపత్రిసికింద్రాబాద్లో చేయడం జరుగుతుందని, నేటి వరకు 200 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. కంటి చూపు తక్కువ ఉన్న 350 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్. కాంతారావు, లయన్ వై. సూర్యనారాయణ, లయన్ ఎ.జగదీష్, లయన్ సిహెచ్ రామలింగేశ్వరరావు, డా. భాను ప్రసాద్, డా. చైతన్య, లయన్ బి. వెంకటరెడ్డి, డా. గోళ్ళ భూపతిరావు, లయన్ పి. సీతారామిరెడ్డి, జి.సంజీవరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, డా.వి. కామేశ్వరరావు, కె. వెంకటేశ్వర్లు, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫీడ్ ద నీడ్ సంస్థ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు







**మహా అన్నదానం..**

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)–** మాజీ దిశాకమిటీ సభ్యులు, ఫీడ్ ద నీడ్ సంస్థ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మండలపల్లి గ్రామంలో గారపాటి అభిమాని,బీ ఆర్ఎస్ గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల పుల్లారావు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద వృద్ధులతో భారీ కేకును కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం గారపాటి అభిమాని పుల్లారావు మాట్లాడుతూ ఫీడ్ దా నీడ్ సంస్థను స్థాపించి ఎందరో పేదలకు అన్నదానం నిర్వహించి కరోనా లాంటి కష్ట సమయంలో పేదలను అక్కున చేర్చుకొని నిత్యం నిత్యవసర వస్తువులు, పంపిణీ చేసి పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి గారపాటి అని అన్నారు. ఈ క్రమంలోనే మండలపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా పనిచేసిన సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసి గ్రామంలో ఉన్న మారుమూల బజార్లలో సిసి రోడ్లు, ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించిన మహానీయుడని అన్నారు. ఈ దిశలోనే ఆరోగ్య సమస్యలతో, ఆర్థిక స్తోమత లేని పేదవారికి అన్ని తానే చికిత్సలు చేయించి ప్రాణదాతగా నిలిచిన గారపాటి సూర్యనారాయణ అనురాధ దేవి దంపతులు ఎందరికోఆదర్శం అని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోరే గారపాటి సూర్యనారాయణ దంపతులు నిత్యం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి అభిమానులు అడిమెల్లి సుబ్బారావు, అడిమిల్లి పాండు, నందికొల్ల చినబాబు,బందెల నాని,తోట గోపి, కనపర్తి వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలి





**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**కొత్తగూడెంలో ముగిసిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఎంపికలు**

**కొత్తగూడెం టౌన్,సూర్య,(మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల అండర్ 14, 17, 19 బాలబాలికల బాక్సింగ్ ఎంపికలు కొత్తగూడెంలో జరిగాయి. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఎస్జిఎఫ్ సెక్రెటరీ వాసిరెడ్డి రమేష్, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ మట్టపర్తి రమేష్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి పరంధామ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను అభినందిస్తూ క్రీడలను ప్రారంభించారు. విశిష్ట అతిథిగా వచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడ మంచి పతకాలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చుంచుపల్లి మండలం కౌన్సిల్ మెంబర్, జాతీయ క్రీడాకారుడు ఎండి బాబ్జి, ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ కోచ్ మల్లికార్జున్, బాక్సింగ్ కోచ్ శ్రీను, దుర్గ, పిఈటి లు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం

**ఎమ్మెల్యే జారెను సన్మానించిన నియోజకవర్గ సేవాదళ్**



**చండ్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం పట్ల ఎమ్మెల్యేకు చిరు సత్కారం లభించింది. గురువారం దమ్మపేట మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ( వైజ్ఞానిక ప్రదర్శన) లో జిల్లాలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ఈ ప్రదర్శనలో కనబరిచారన్నారు. మూడు రోజులు పాటు కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన ఎమ్మెల్యే కు వారు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల సైతం కొత్త అనుభవాలను తెలుసుకున్నారని, దీని ద్వారా వారు కూడా రాబోయే రోజుల్లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, సేవాదళ్ నాయకులు బుంగ శ్రీను, సిహెచ్ లక్ష్మణ్, మడకం రాజేష్, కారం సుదీర్, సాయిబాబా, నాగరాజు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారే సారధ్యంలో మారుతున్న విద్యాలయాల రూపురేకలు






ప్రణీత్ అభినందించిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్

**ములకలపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** గత మూడు రోజులుగా అన్నపురెడ్డిపల్లి లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో సమీకృత వ్యవసాయం చేద్దాం.. రైతును రాజును చేద్దాం.. అనే ప్రాజెక్టుతో ప్రథమ స్థానంలో నిలిచి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జగన్నాధపురం జడ్పీ స్కూల్లో 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్న ఇనుకుర్తి ప్రణీత్ ను ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ అభినందించారు. ఎన్ఎస్‌యు ములకలపల్లి మండల అధ్యక్షుడు గుంట్రు సాయి అధ్యాపకులకు ప్రణీత్ కు స్వీట్ అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో జగన్నాధపురం స్కూలుకు రాష్ట్ర జాతీయ స్థాయి ర్యాంకులు తీసుకురావాలన్నారు. జిల్లాలోని విద్యార్థుల్లో గల ప్రతిభను వెలికితీస్తూ న్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఉపాధ్యాయ బృందానికి గ్రామస్తుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# ఆదివాసీ సంక్షేమానికి కృషి చేస్తాం..





ఇల్లందు డిఎస్పీ ఎన్ చంద్రభాను

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్):** ఆదివాసి ప్రజలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని ఇల్లందు డిఎస్పీ ఎన్ చంద్రభాను అన్నారు. గురువారం బోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దారం గ్రామంలో పోలీస్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేఘా వైద్య శిభిరంలో ఆయన మాట్లాడారు. ఆదివాసి గిరిజనులు మూఢనమ్మకాలు వదిలి ఆరోగ్యశాఖ వారు ఇచ్చే సూచనలు పాటించాలని, పోషకాహారం తిసుకుంటు మంచి ఆరోగ్యమైన జీవితం గడపాలని, బాల్య వివహాలు చేయడం నేరం అని అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేసుకోవాలని, ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,సంఘ విద్రోహశక్తులకు పాల్పవడద్దని,ఎవరైన కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ వారికి తెలియాజేయాలని ఆదివాసి గొత్తి కోయలను కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, బోడు ఎస్సై పి. శ్రీకాంత్, సులానగర్ వైద్యాధికారి డాక్టర్ భద్రునాయక్, విస్తరణ అధికారి దేవ, హెల్త్ సూపర్‌వైజర్ పోరండ్ల శ్రీనివాస్, ధనసరి రాంబాబు, అరుణాదేవి, స్రవంతి, సారమ్మ, పంచాయతీ కార్యదర్శి కోరం సునిల్ కుమార్, మాజి ఎంపీటిసి కోర్సా ఈశ్వరయ్య, పటేల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపజలకు నిత్యం అందుబాటులో ఉండాలి





**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్):** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఇల్లందు డిఎస్పీ ఎన్ చంద్రభాను అన్నారు. గురువారం బోడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పీ మాట్లాడారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్ సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోనమోదైన పలు కేసులను ఆడిగి తెలుసుకుని మావోయిస్టు కధలికల పైనా నిఘా పెట్టాలని ఎప్పిటికప్పుడు మావోయిస్టు సమాచారం సేకరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో టేకులపల్లి సీఐ తాటిపాములు సురేష్, ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ శాఖ వారికి మెగా హెల్త్ క్యాంప్





**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరు పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో ఉన్నటువంటి పోలీస్ కుటుంబాలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డి.ఎస్.పి వంగ రవీందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజనల్ పరిధిలో హెూంగార్డ్, పోలీస్ సిబ్బంది, ఎస్ఐ , సిఐడి, ఎస్.పి కుటుంబాలకు ప్రత్యేకంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. దీని ప్రధాన ఉద్దేశం పోలీస్ శాఖలో విధి నిర్వహణలో నిత్యం అత్యవసరంగా పనిచేస్తున్నటువంటి వారు, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించకపోవడంతోఆరోగ్య కాపాడుకోవడానికి సరైన సమయం దొరకక, పని ఒత్తిడి వల్ల అనారోగ్య పాలవుతున్నారని, వివిధ కారణాలవల్ల అనేక సమస్యలతో సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య సమస్య ఎదుర్కొంటున్నారని. దానిలో భాగంగా నిపుణులు అయినటువంటి డాక్టర్లు కార్డియాలజిస్ట్, న్యూరో, గైనకాలజిస్ట్, ఈ ఎన్ టి, ఆర్తో, వివిధ విభాగాల వారితో వైద్య పరీక్షలు నిర్వహించమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వారి విలువైన సమయాన్ని వెచ్చించి తమ పోలీస్ సిబ్బందికి వారి సేవలను అందించినటువంటి డాక్టర్ల ప్రతి ఒక్కరికి మణుగూరు సబ్ డివిజనల్ పరిధిలో ఉన్నటువంటి అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది తరపున ఆయన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం సిఐలు సతీష్, గూడ అశోక్ రెడ్డి, ఎస్సైలు రంజిత్ ,మేడ ప్రసాద్ పాల్గొన్నారు.

# చెకుముకి మండల స్థాయి పరీక్షలు విజయవంతం



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో చెకుముకి పరీక్షలు గురువారం నిర్వహించారు. చుంచుపల్లి మండల మొత్తంగా 10 పాఠశాలలు పాల్గొనగా జిల్లా స్థాయి కి బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల , రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ పాఠశాల ల నుండి ఎంపిక అయ్యారు. ఈ పరీక్షలలో పాల్గొన్న వారందరికీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ పర్టిసిపేషన్ సర్టిఫికెట్ల ను అందచేశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష నిర్వాహకులు జె వి వి, మండల బాధ్యులు సాంబల సాయి బాబా,ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, సునందిని, సీతా, ఉషారాణి, పుష్పరాణి, వెంకటేశ్వర్లు, చందర్ రావు , అక్బరు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌లో అక్షరాభ్యాసాలు చేపించిన కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి



**కొత్తగూడెంఅర్బన్ ,సూర్య (మేజర్‌న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు 7వ, నెంబర్ అంగన్వాడి సెంటర్లో పూజిత, రమేష్ దంపతుల కూతుళ్లు ఆద్య, నేత్రలకు, కీర్తి రెడ్డి తదితర చిన్నారులకు వార్డు కౌన్సిలర్, సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి పిల్లలకు అక్షరాభ్యాసాలు చేపించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ లో చిన్నారులకు, పిల్లలకు బాలింతలైన తల్లులకు, గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఆహారం సక్రమంగా అందించాలన్నారు. అన్ని సెంటర్స్ లో పరిశుభ్రతను పాటించాలని, పిల్లలు అందర్నీ సొంత బిడ్డలుగా చూసుకుంటూ వారికి మంచి బుద్ధులు నేర్పించాలని అంగన్వాడీ టీచర్స్ కు సూచించారు.కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టులోనే అనేక మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ బెస్ట్ సెంటర్‌గా అధికారుల నుండి అనేక సార్లు అవార్డులు స్వీకరించిన ఏడో నెంబర్ అంగన్వాడి టీచర్ ప్రసన్నలక్ష్మి ని వార్డు కౌన్సిలర్, పిల్లల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శారద, వార్డు పెద్దలు, మహిళ లు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో కోయగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):** పాఠశాల స్థాయిలో దాగి ఉన్న సృజనాను గుర్తించి వెలికి తీసినప్పుడే వారు భావి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బి.అమర్‌సింగ్ అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్నాపురెడ్డిపల్లిలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో టేకులపల్లి మండలం కొయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల ఎడవ తరగతి విద్యార్థి బి. ధోని తృతియ బహుమతి సాధించినట్లు తెలిపారు. సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థులను తయారు చేసిన ఉపాధ్యాయులు రమాదేవి, తారాబాయి, ఎ సైదులును ఎహ్ఎం అభినందిచారు. గతంలో జరిగిన గిరిజన రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌కు పలువుఉ విద్యార్థులు సిల్వర్‌మెడల్స్‌ను సాధించినట్లు తెలిపారు. ఆదేవిధంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ విభాగంలో అండర్ 14లో జర్పులా నిహల్‌నాయక్ అడటం జరిగిందన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వివిధ విభాగాలలో ముందుకు తీసుకువెళ్తున్న ఉపాధ్యాయులు పి డి మోతిలాల్‌ను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు రాజు, నాగేశ్వరావు, రమాదేవి, బాలరాజు, హము, సైదులు, మోతిలాల్, రాంబాబు, వెంకటేశ్వర్లు, రవికుమార్, జానకి, మంగమ్మ, లక్ష్మినారాయణ, భద్రు, కిషోర్‌సింగ్, సామ్యా తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప ట్రస్ట్ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకుంటాం

ఆలయ కమిటీ.



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పాల్వంచలోని అయ్యప్ప స్వామి దేవస్థానం లో ట్రస్ట్ సభ్యుల మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాలయ అభివృద్ధి, ట్రస్ట్ విధి విధానాలు భవిష్యత్తులో అభివృద్ధి ధ్యేయంగా చేయవలసినటువంటి కార్యక్రమాల గురించి చర్చించారు. పాల్వంచలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తుండటంపై ప్రస్తుత సభ్యులు మండిపడ్డారు. అయ్యప్ప దేవస్థానం పై ఎవరైనా అసత్య ప్రచారం చేసిన అటువంటి వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని సమావేశంలో తెలియజేశారు. అయ్యప్ప స్వామి అందరికీ సమానమే ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు కలగాలని తెలియజేశారు.ఈ సమావేశంలో ట్రస్ట్ నిర్వాహకులు కొత్వల శ్రీనివాస్ రావు, మెడీద సంతోష్, మిరియాల కమలాకర్, బి.శ్రీనివాస్ గురుస్వామి, కనగాల రాంబాబు,కాల్వ భాస్కర్ రావు,బండి లక్ష్మణ్, మేరెడ్డి వేమరెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించిన..

**-అధ్యక్షుడు బి వెంకటరెడ్డి**

**-చెకుముకి టాలెంట్ టెస్టోల గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్21) మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జన విజ్ఞాన వేదిక సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వారు 8,9,10 తరగతులలో పాఠశాల స్థాయిలో గెలుపొందిన వారు 13 పాఠశాలల వారు హాజరైనారు వీరిలో గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఫస్ట్ ప్రైజ్ జెడ్ పి హెచ్ ఎస్ కారేపల్లి సెకండ్ ప్రైజ్ జడ్పిహెచ్ఎస్ గేట్ కారేపల్లి తెలుగు మీడియం పాఠశాలలో మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ బాజుమల్లాయిగూడెం రెసిడెన్షియల్ పాఠశాలలో మొదటి బహుమతి టీజీ ఎంఆర్ఎఫ్ వైరా సెకండ్ ప్రైస్ తెలంగాణ మోడల్ స్కూల్ సింగరేణి మండల ప్రైవేటు పాఠశాలల కేటగిరీలు మొదటి బహుమతి జెడిఏవి మాదారం గెలుపొందడం జరిగింది కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి నిర్వహించడం జరిగింది.వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. కార్యదర్శి ఎం ప్రేమ్ సాగర్.

# క్రీడల్లో రాణించాలి: విశిష్ట ఫౌండేషన్





**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

విద్యార్థిని విద్యార్థులు చదువులతో పాటుగా ఆటల్లో కూడా రాణించాలని జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం సీత, గుర్రం సుప్రియ అన్నారు. వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో 20వేల రూపాయలు విలువ చేసే స్పోర్ట్స్ దుస్తులను 40 మంది క్రీడాకారులకు పంపిణీ చేసే కార్యక్ర మంలో పాల్గొని వారు మాట్లాడినారు. ప్రస్తుతం దేశ క్రీడాకారులు వివిధ దేశాలతో పోటీపడే విధంగా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును పొందే విధంగా ప్రభుత్వాలు వివిధ రకాలైన ప్రోత్సాహకాలు క్రీడాకారులకు అందచేస్తున్నాయి అని, వీటితోపాటుగా రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ కళాశాలలో స్పోర్ట్స్ కోట లో సీట్లు ఇస్తున్నారని ఉద్యోగాల్లో కూడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధిస్తున్నారని వారు తెలిపారు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ ఆటలు ఆడుకోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉత్తేజంగా, ఉంటారని చదువులో రాణిస్తారని మానసిక ప్రశాంతత పొందుతారని జీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యలను తమ మానసిక పరిపక్వతతో పరిష్కరించుకోగలుగుతారని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, ఆర్యవైశ్య వైరా మండల ప్రధాన కార్యదర్శి కొల్ల రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్. మాధవరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ బి.అనిత దేవి, వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొని విద్యార్థులచే జీవి మాల్ ఆకారంలో నించుని జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

# అడ్వీ టెక్నాలజీ కు ఎంపికైన 8 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అడ్వీ టెక్నాలజీ కు తమ కళాశాల నుండి 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ జి. కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్కు ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని టెక్నాలజీలపై అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లెన్ వెహికిల్స్ మరియు రోబోటిక్స్ కూడా ఇలా ఆవిర్భవించినవే అని వారు గుర్తు చేసారు.మేక్ ఇన్ ఇండియా వారి సౌజన్యంతో నిర్వహించే ప్రాజెక్టకు క్లేయింట్ అయిన అడ్వీ టెక్నాలజీ తమ కళాశాలను సందర్శించటం, తమ విద్యార్థులను ఎంపిక చేయటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ కు జరిగిన ఎంపికలో ప్రతిభ చూపించిన 8 మంది విద్యార్థులకు వార్షిక వేతనంగా 7 నుంచి 8 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు.విద్యార్థులు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. వైద్య, రోబోటిక్స్, టెలీకమ్యూనికేషన్ రంగాలలో రానున్న రోజులలో విపరీతమైన టెక్నాలజీ కొరత ఏర్పడుతుందని, ఆయా రంగాలలో విద్యార్థులు నైపుణ్యత సాధించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్వీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి.ఈ.ఓ. డా. మనుసూధన్ బి.యస్., చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ లలిత. యస్., కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలో ప్రథమ స్థానం సాధించిన విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు



**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్21)**

కల్లూరు మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ఉన్నత విద్యా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం కల్లూరు విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు సాధించారు. ప్రథమ బహుమతి గెలుపొందిన విద్యార్థులు శరణ్య, మణి శ్రీ, నేజాద్ లను పాఠశాల కరస్పాండెంట్ షేక్. ఇస్మాయిల్ ,విజ్ఞాన్ విద్యాలయ ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించడం జరిగినది.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలి

**:- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రం**





**వైరా టౌన్( సూర్య న్యూస్):-**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రం పేర్కొన్నారు.గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మం డల స్థాయి చెకుముకి పోటీలను ఆయన ప్రారంభించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాధవ రావు ప్రశ్నాపత్రాలు విడుదల చేశారు.పోటీల్లో ప్రభుత్వ బాలికలు పాఠశాల వైరా ప్రథమ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెబ్బవరం ద్వితీయ రెసిడెన్షియల్ విభాగంలో టి ఎస్ ఆర్ ఎస్ గర్ల్స్ స్కూల్ ప్రథమ, టీఎస్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ద్వితీయ. ప్రైవేట్ స్కూల్స్ విభాగంలో మధు విద్యాలయం ప్రథమ, వాణి విద్యాలయం వైరా విజయం సాధించారు.విజయం సాధించిన విద్యార్థు లకు బహుమతులుఅందజేశారు. ఈ కార్యక్రమం లో జనవిజ్ఞాన జిల్లా నాయకులు బీరెల్లి. రామకృష్ణ, సైన్స్ ఉపాధ్యాయులు యాకుబ్, వెంక ట్రావు,కృష్ణా రావు, సమ్రీన్,అనంతలక్ష్మి,రమేష్ మరియు మండలం లో ని వివిధగురుకుల,ప్రైవేట్ పాఠశాలలోఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన డిఆర్డిఎ డిపిఓ దర్గయ్య



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

డిఆర్డిఏ డిపిఓ దర్గయ్య ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలో సోమ్లా నాయక్ తండా వద్ద ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఐకెపి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మ్యాచర్ పరికరం ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలులు పారదర్శకంగా జరగాలని రైతులు నష్ట పోకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సూచించారు. గన్ని బస్తాల కొరత ఉందని దానిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఐకెపి సిబ్బంది ధనలక్ష్మి పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీ విద్యార్థుల క్షేత్రం పర్యటన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు గు రువారం క్షేత్రం పర్య టన నిర్వహించారు .మండలం లోని అప్పలనరసింహాపురం లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తృతీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులు నెమలిగుట్ట ను క్షేత్ర సందర్శన చేశారు. వృక్షశాస్త్ర,మరియు జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో కార్యక్రమం ను నిర్వహించారు.అటవీ క్షేత్రం లో ఉన్న వివిధ రకాల వన్య మొక్కలను మరియు వన్య ప్రాణాలను నేరుగా పరిశీలించి వాటిపై పూర్తిగా అవగాహాన మరియు నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. వాటి యొక్క విశిష్టత ను ఆధ్యాపకులు. వివరించారు.ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్..ఎస్.శ్యామ్ ప్రసాద్, జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్.శ్రీనివాసకుమార్,గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సోసైటీ అధ్యక్షుడు డి.రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

-ముఖ్యమంత్రి రేవంత్‌కు పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు

-బీఆర్ఎస్ ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ మధు, మాజీ మంత్రి పువ్వాడ, సీనియర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర

-లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ భారీ ర్యాలీ





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, సీనియర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రైతులపై ప్రభుత్వ దమననీతిని, దౌర్జన్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఖమ్మం నగరంలో గురువారం సాయంత్రం ర్యాలీ నిర్వహించింది. పెవిలియన్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలో పార్టీ శ్రేణులు, గిరిజన మహిళలు నల్ల కండువాలు, బ్యాడ్జీలు ధరించి,కాగడాలు చేబూని మయూరి సెంటర్, పాత బస్టాండ్, వైరా రోడ్డు మీదుగా జెడ్పీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి 10ఏండ్ల పాటు గొప్పగా అభివృద్ధి చేసిన మహావృక్షం వంటి కేసీఆర్ గారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తెలంగాణ



తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,పరిశ్రమల మంత్రి కేటీఆర్ రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల, దాని పరిసరాలలో 14వేల ఎకరాలు సేకరించి అంతర్జాతీయ స్థాయిలో ఫార్మా సిటీని నెలకొల్పే సమయంలో ఎన్నికలు రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ దానిని పక్కనపెట్టి తన నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీలు పెట్టేందుకు గిరిజన,దళిత,బీసీ రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా భూముల్ని బలవంతంగా లాక్కుంటున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులపై పోలీసుల చేత దాడులు చేయించడాన్ని, దమనకాండకు పాల్పడాన్ని జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్స్ దృష్టికి తీసుకెళ్లామని నేతలు వివరించారు. రేవంత్ రెడ్డిపై కొడంగల్ నుంచే తిరుగుబాటు మొదలైందని,రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.లగచర్ల రైతులపై బనాయించిన కేసుల్ని వెంటనే ఎత్తేయాలని,జైళ్లలో ఉన్న వాళ్లను విడుదల చేయాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన ప్రదర్శనలో జెడ్పీ మాజీ ఛైర్మన్ కమల్ రాజ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణ,కూరాకుల నాగభూషణం, రాకేష్ రెడ్డి, ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమణ వ్యాధులపై రివ్యూ సమావేశం

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
గురువారం నాడు అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమణ వ్యాధులపై రివ్యూ సమావేశం జరిగింది. అర్బన్ లో స్క్రీనింగ్, ఫాలో అప్,అభా జెనరేషన్ లు తక్కువగా నమోదు అవుతున్నాయని, వాటిని పురోగతి సాదించాలి అలాగే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి చెప్పారు.అలాగే మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంలో కోల్డ్ చైన్, మెయింటైన్, ఎం సి పి కార్డ్స్ నింపటం, చేసిన సేవలు అప్డేషన్ లాంటివి సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని చెప్పారు.లక్ష్యాలు సాదించాలని ముఖ్యంగా అభా జనరేషన్ జరుగట ల్లేదని దాని పై వైద్యులు దృష్టి పెట్టాలని డబ్ల్యు హెచ్ ఓ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాథ్ తెలిపారు.అనంతరం మంచుకొండ పీహెచ్ సి వైద్యులు సిబ్బంది కి జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్ రివ్యూ తీసుకొని మాట్లాడుతూ(సెషన్ జరిగే కార్యక్ర మంలో )వ్యాది నిరోధక టీకాలు వేసేటప్పుడు వాక్సిన్ ఎక్సపైరీ తేది,



కోల్డ్ చైన్, తగిన సూదులు, మరియు రిజిస్టర్లు కలిగి వాటిని సరైన పద్దతిలో వాడుతున్నారో లేదో వైద్యులు, సూపర్వేజర్లు మానిటరింగ్ చేసి ఎప్పటికప్పుడు యూ విన్ యాప్ నందు అప్ డేట్ చేయించాలని అన్నారు. సూపరవైజర్లకు సబసెంటర్ లను విభజించి వాటి లో జరిగే అన్ని కార్యక్రమాల అమలు భాద్యతలు అప్పగించారు. అలాగే జిల్లా లో మంచుకొండ పీహెచ్ సి ఆదర్శంగా ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓ (ఎన్సిడి) డాక్టర్ రామారావు, డెమో హెచ్ ఇ ఓ సత్యనారాయణ, హెచ్ ఈ మురళి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# పిల్లలకు పాఠాలు బోధించిన కలెక్టర్....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురు వారం చింతకాని మండలం పంది ళ్ళపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదు లు తిరుగుతూ, విద్యా భోదన ప్రక్రియను పరిశీలించారు. అనంతరం టీచర్‌గా బోర్డుపై పాఠాన్ని, గ్రామ ర్‌ను పిల్లలకు సులువుగా అర్థమ య్యే విధంగా కలెక్టర్ బోధించారు.




# నేరాలు నిరోధించడంలో సీసీ కెమెరాలు పాత్ర ప్రాముఖ్యమైంది

-సబ్ ఇన్స్పెక్టర్.పి.సతీష్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతి నిధులు సహకరించాలని సబ్ ఇన్స్పెక్టర్.పి.సతీష్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స మాజంలో నేరాలు నిర్వహి ంచడంలో సీసీ కెమెరాల పాత్ర ప్రాముఖ్యమైందని వెల్లడించారు. దొంగతనం,యాక్సిడెంట్ ప్రమాదాలు,కిడ్నాప్ కేసులలో నేరస్తులను గుర్తించేందుకు ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు. సీసీ కెమెరాలు వలన పోలీసు వారికి నేరాలు సేధించడంలో ఉపయోగ కరంగా ఉంటాయని అన్నారు. మండలంలోని కాకుండా వివిధ గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు తీసుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.




# ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కుటుంబ కలహాల కారణంగా ఓ వివాహిత ఆత్మహత్య కు పాల్పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉనా న్నయి. నేలకొండపల్లి మం డలం లోని ఆచార్లగూడెం గ్రామానికి చెందిన వైష్ణ వి (25) అనే యువతిని సూర్యాపేట జిల్లా, అనం తగిరి మండల కేంద్రం కు చెందిన కొండలు తో వివాహం జరిగింది. వీరికి ఒక బాబు.కుమార్తె ఉన్నారు. కొంత కాలం బాగానే ఉన్నారు .ఇటీవల కుటుంబ కలహాలు జరిగాయి. భర్త వేధింపులు పెట్టటంతో నెల రోజుల క్రితం మృతురాలు తల్లిద ండ్రుల నివాసమైన ఆచార్లగూడెం వచ్చి ఉంటుంది.కుటుంబ కలహాల కారణంగా గురు వారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది.కుటుంబ సభ్యు లు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతురాలి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.



# గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని పెగళ్ళపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో తాడుతో చెట్టుకు ఉరేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది.స్థానిక ఎస్సై పి వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,విశాఖ జిల్లా, ముషిడివాడ గ్రామానికి చెందిన పిల్లా కిషోర్ (27) అనే వ్యక్తి తాడుతో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.అతని వద్ద లభించిన ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు ల ఆధారంగా మృతుడు వివరాలు తెలిసాయన్నారు.అతని మృతికి కారణాలు తెలియాల్సి ఉందని,కేసు నమోదు చేసి మృత దేహాన్ని ఆర్కే ఫౌండేషన్ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# రెండు వాహనాలు డి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
ఎదురెదురుగా రెండు వాహనాలు డి కొన్న ప్రమాదంలో ట్రాలి ఆటో డ్రైవర్ కి తీవ్రగాయాలైన సంఘటనల గురువారం కొణిజర్ల సమీపంలోని ఇండోఖాతర్ వద్ద జరిగింది.స్థానికులు తెలిపిన ప్రకారం ఖమ్మం నుండి వైరా వైపు వెళుతున్న డీసీఎం వాహనాన్ని కొణిజర్ల నుండి ఖమ్మం వైపు వెల్లె ట్రాలి ఆటో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని డీ కొట్టిందని తెలిపారు.ఈ ప్రమాదంలో ట్రాలి డ్రైవర్ కి తీవ్ర గాయాలు కావటంతో 108 వాహనంలో హాస్పటల్ కి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలి .....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఖమ్మం ఎంబీ గార్డెన్స్‌లో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం ఎంబీ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేడు ప్రపంచ మత్స్యకార దినోత్సవం జరుపుకుంటున్నా మని, వ్యవసాయ ఉత్పత్తుల కంటే ఎక్కువగా మత్స్యకారులు అందించే చేపలు ఆరోగ్యానికి చాలా మంచివని అన్నారు. దేశం ఎదిగే కొద్దీ ప్రజల అవసరాలు కూడా పెరుగుతున్నాయని, పౌష్టిక ఆహారంలో అతి కీలకమైనవి చేపలని, ఇది సైన్స్ నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా కూడా చిన్న ప్రాంతంలో మంచి అభివృద్ధి మత్స్యకార రంగంలో లభిస్తుందని అన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పొలాలలో ఫిష్ పాండ్ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అడవులు తగ్గడం, వ్యవసాయంలో అధికంగా రసాయనాలు, ఎరువులు వాడకం వల్ల పర్యావరణంలో మార్పు లు వస్తున్నాయని శాస్త్రవేత్తల అధ్యయనం చెబుతుందని, మత్స్యకారుల వల్ల ఇటువంటి ప్రమాదం ఉండదని అన్నారు. వైరా రిజర్వా యర్ పర్యటన సందర్భంగా మత్స్య కారులతో గడిపినప్పుడు వారిలో సంకల్పం, ధైర్యం కనిపించిందని, ఇది చాలా శ్రమతో కూడుకున్న పని అని, దీని వల్ల సమాజంలో అనేక మందికి ఆరోగ్యం, పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. చేపల ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మన చేపలకు మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి సారించాలని, చేపలకు ఎక్కడ డిమాండ్ ఉంటుంది, ఎక్కడ విక్రయిస్తే అధిక లాభాలు ఉంటాయనే వాటిని పరిశీలించాలని అన్నారు. మత్స్యకార సంఘాలలో సభ్యత్వ నమోదు, కుంటలు, చెరువులలో వాటాలపై ఎంత దృష్టి సారిస్తామో, లాభం పొందడంపై అంతే దృష్టి సారించాలని అన్నారు. మత్స్యకార సంఘాలు డిమాండ్ ఉన్న చోట్ల చేపల విక్రయానికి చర్యలు చేపడితే ప్రస్తుతం వచ్చే లాభం కంటే అధికంగా వచ్చే అవకాశాలు ఉందని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు, జిల్లా అధికారి, మనమంతా సమన్వయంతో పని చేస్తూ మార్కెటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, మత్స్యకార సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -చింతకాని మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, చింతకాని మండలం పందిళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ పాఠాన్ని విన్నారు. అనంతరం టీచర్ లా బోర్డుపై ఇంగ్లీష్ పాఠాన్ని, గ్రామర్ ను పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పుస్తకంలో ఉన్న పాఠ్యాన్ని పిల్లలతో ఉచ్చరిస్తూ చదివించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ లాబ్ లో పిల్లలతో కలెక్టర్ నేలపై కూర్చొని డిజిటల్ క్లాస్స్ ను వీక్షించారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇచ్చామని, నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని విద్యార్థులు వాటిని సంరక్షణించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని టీచర్ లు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఇంగ్లీషు భాష అవసరం గురించి పిల్లలకు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, టీచర్లు తదితరులు ఉన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసి ఉన్న గోడౌన్ రూమ్ సీల్ ను పరిశీలించి డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీ సమయాన్ని అడిగి తెలుసుకొని హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. భవనం ఆవరణలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫైర్ ఎక్విప్మెంట్ కండీషన్ పరిశీలించాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం మేయర్ పీఠమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**– సభ్యత్వం స్వీకరించిన నంజ్యాల రవికుమార్**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

నవంబర్ 21 ఖమ్మం నగరం ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సీనియర్ రాజకీయ నాయకుడు నంజాల రవికుమార్ కి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అందచేసిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడిపూడి వెంకటేశ్వరావు, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ లోకి చేరుతున్నారని భవిష్యత్తు లో తెలంగాణ లో తెలుగు దేశం పార్టీ అధికారంలో వస్తుందన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం లో బాగ స్వామిగా ఉన్న తెలుగు దేశం పార్టీ తెలంగాణ లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరుకు కృషి చేస్తుంది అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన వ్యవసాయ భూములకు హైదరాబాద్ చుట్టుపక్కల ఇస్తున్న విధముగానే పరిహారం ఇవ్వాలని కోరారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తర్వాత జిల్లాలో ప్రజా సమస్యల గుర్తింపు కొరకు పాదయాత్ర చేయనున్నట్లు చెప్పారు. నంజాల రవికుమార్ మాట్లాడుతూ వచ్చే కార్పొరేషన్ ఎన్నికలలో ఖమ్మం మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లీగల్



సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, ఖమ్మం జిల్లా నాయకులు నాగార్జున శ్రీనివాస్, పాలడుగు కృష్ణ ప్రసాద్, రాయల కోటేశ్వరరావు, చావా రామారావు మరియు మల్లెంపాటి లహరిన్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కౌన్సిలర్







మొదటి పేజీ తరువాయి

### చారి అన్నది ముందు నుండి ఉద్యమ బాటే...

వైద్యుడిగా బ్రతుకురిత్యా కర్పెంటర్‌గా ప్రజల పక్షాన ప్రజాప్రతినిధిగా వార్డు ప్రజలకు విశిష్ట సేవలందించిన సత్యనారాయణచారి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమబాట పట్టిన చరిత్ర కలవాడు. మొదటి నుండి పల్లెజనానికి తన శక్తి మేర వైద్య సేవలందిస్తూ ఒక నాటి తెలంగాణ ఉద్యమబాటలో నాయకులు తూము చౌదరి వెంట నడుస్తూ తెలంగాణ కోసం కలబడదాం... నిలబడదాం... అనే నినాదాన్ని అనుసరించినవాడు. ఆ సందర్భంలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ లభించక ప్రజా ఉద్యమ నేత సాబీర్‌పాషా పిలుపుతో కమ్యూనిస్టు బాటపట్టి 2009 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ నుండి 18వ వార్డు ప్రగతినగర్, సఫాయిబస్తిల తరపున పోటీచేసి ప్రజా దీవెనలతో అఖండ విజయాన్ని తన సొంతం చేసుకున్నారు. అనారోగ్యంతో తన తల్లి ఉమా మృతిచెందడంతో పల్లెప్రాంతంలో ఇమడలేక పొట్టకూటి కోసం పట్టణానికి వలస వచ్చిన ప్రజాప్రతినిధి సత్యనారాయణ చారి. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా విజయం సాధించిన తర్వాత తన ఆలోచనలకు కార్యోరూపం దాల్చి గత కొన్నేళ్ళుగా ఆ వార్డు పరిష్కారాని నోచుకోకుండా ఉన్న సమస్యల పట్ల చకచక్యంగా వ్యవహరిస్తూ అటు ప్రభుత్వ అధికారులకు ఇటు కమ్యూనిస్టు నేతలకు మధ్య సమన్వయ కర్తగా వ్యవహరిస్తూ తాను అనుకున్న పనులను సానుకూలంగా సాగించిన ఘనత ఆయనకే దక్కింది.





### వైద్యుడిగా.... జర్నలిస్టుగా....

పల్లెటూరులో ఎవరికి ఏ ఆపద వచ్చిన కానీ పిలిస్తే పలికే అన్నగా చారి ఎంతో పేరు తెచ్చుకున్నారు. గుండెజబ్బుతో బాధపడుతున్న తన తల్లి ఉమా కోసం వైద్య వృత్తినే ఎంచుకొని కొత్తగూడెంలో ఎంతో ప్రఖ్యాత చెందిన డాక్టర్ నాగరాజు వద్ద శిక్ష్యరికం చేశారు. డాక్టర్ సలహా మేరకు ఆర్ఎంపిగా వైద్యాన్ని నేర్చుకొని పల్లెజనం అందరికి చేరువయ్యాడు. ఆ తరుణంలో ప్రజాసేవకే అంకితమైన పోలోజు చారి ఆలోచనలన్ని రాజకీయాలవైపు మళ్లాయి. జర్నలిస్టుగా కూడా కొత్తగూడెం ప్రాంత ప్రజలకు సుపరిచితుడిగా పేరుగాంచిన సత్యనారాయణ చారి అప్పట్లోనే తన గళాన్ని, కలాన్ని జులుపిస్తూ అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి వైద్యుడిగా వైద్యం అందిస్తూ జర్నలిస్టుగా తన ఆలోచనలను ఎక్కుపెడుతూ సమాజంలో నేను సైతం ఉండాలనే సంకల్పంతో 2009లో రాజకీయాల్లో చేరి ఎన్నో చారిత్రత్మక విజయాలను సాధించాడు. తన తండ్రి రామాచారి కులవృత్తి అయిన కార్పెంటర్‌గా పనిచేస్తున్న క్రమంలో చారి కూడా తన తండ్రికి చేదోడు వాదోడుగా కర్పెంటర్ పనిని చేశాడు. కౌన్సిలర్‌గా చారి పయనం వెనుక తన సహధర్మచారి రమాదేవి అందించిన ప్రోత్సహం మరువలేనని చెప్పుకొస్తున్నాడు. పేరుకే తాను కౌన్సిలర్ అయినప్పటికి తన భార్య రమాదేవి వార్డు ప్రజల బాధలను గ్రహించి వారి కోసం తనకన్న ఎక్కుగా శ్రమజీవిగా పేరు తెచ్చుకుంది. స్త్రీల సంక్షేమమే వారి ధ్యేయమంటూ రమాదేవి అనేక కార్యక్రమాలు చేపట్టి మహిళల్లో ప్రోత్సహమందించింది. భర్తకు తగ్గ భార్యగా ఇద్దరు కూడా వార్డు ప్రజల యోగాక్షేమాలు నిత్యం తెలుసుకుంటూ ఏ ఆపద వచ్చిన కానీ మేమున్నామని ఇప్పటికి ముందుకు రావడం మరిచిపోలేని మధుర జ్ఞాపకంగా మిగిలింది.



### వార్డు అభివృద్దే సత్యనారాయణ చారి సంకల్పం

ఎన్నికల సమయంలో తీర్చలేని హామీలను గుప్పిస్తూ ఓటర్లను నయవంచన చేసే నాయకుడు కాదు ఇతను... విద్యావంతుడిగా వివిధ అభివృద్ది పనులకు శ్రీకారం చుడుతూ సాక్షత్తూ ఆనాటి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ద్వారా శభాష్ అనిపించుకున్నారు. కమ్యూనిస్టు కౌన్సిలర్ అంటేనే.... వార్డు ప్రజల కోసం కారణజన్ములుగా ఉంటారని ప్రజా క్షేమమే తన ధ్యేయంగా తలచి కమ్యూనిస్టు నేత ప్రస్తుత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాల వారసుడిగా తనదైన శైలిలో వార్డులో చెరగని ముద్ర వేసుకున్నారు. కరోనా సమయంలో ప్రజల కష్టాల్లో తాను పాలు పంచుకుంటూ సహాయ సహకారాలతో వారి కన్నీళ్ళను తుడిచారు. కోట్లాది రూపాయాలను వెచ్చించి డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీగోడలు నిర్మించారు. 3 వేలమంది ఓటర్లు ఉన్న తన వార్డు కోసం తన ఆలోచన పరిజ్ఞానంతో అత్యంత అవసరమైన క్రమబద్దీకరణ పట్టాలు, పారిశుద్యాన్ని మెరుగు పరిచేందుకు మున్సిపాలిటి చెత్తబండిని సాధించి వార్డు ప్రజల మన్ననలను పొందారు. ప్రధానంగా ప్రతి ఏడాది వర్షకాలంలో ప్రగతినగర్‌లో పెద్దమొత్తంలో మురుగునీరు నిలవ ఉండి ప్రజలకు అనేక వ్యాధులు సంక్రమిస్తుంటే చెలించిన అతను రూ. 1.50 కోట్లతో కొత్తగూడెం ముర్రేడువాగుకు మురుగునీరును అనుసంధానం చేసి ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేశారు. సఫాయిబస్తిలో సమస్యలను కొట్టు మిట్టాడుతున్న ప్రభుత్వ పట్టణ దావాఖానాకు తుది మెరుగులను అందించాడు. ఇంకా చేయాలనే ఆలోచనతో అడుగు ముందుకు వేస్తూ జిల్లా కలెక్టర్‌ను మెప్పించి వాటిల్లో కమ్యూనిటీహాల్, ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి సూత్రదారి, పాత్రదారి అయ్యాడు. రాజాకీయాలంటేనే ఎత్తుకు పై ఎత్తు వేస్తూ ప్రత్యర్దులను చిత్తు చేస్తూ విలువలను లేని రాజకీయాలకు దూరంగా ఉంటూ విద్యాధుకుడిగా కమ్యూనిస్టు కౌన్సిలర్ సత్యనారాయణ చారి వార్డు కోసం అందించిన విజయాలేన్నో చారిత్రత్మకంగా నిలిచిపోయాయనే చెప్పవచ్చు. ప్రజా దీవెన తనపై ఉంటే మరిన్ని కోట్ల రూపాయాలతో తాను ఉన్న వార్డు రూపు రేఖలు మారుస్తానని శపథం పూనుకున్నాడు. ఆయన చేపట్టే ప్రతి పని సిద్దించాలని విజయం సమకూరాలని సత్యనారాయణచారిని మనసారా... ఆశీర్వాదిద్దాం.











# క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత స్థితికి చేర్చుతుంది






### పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్...

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత స్థితికి చేర్చుతుందని, ముఖ్యంగా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకున్న వైద్య విద్యార్థులు క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వాలని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. గురువారం కొత్తగూడెం వైద్య కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి మాట్లాడుతూ ర్యాగింగ్ దుష్ప్రభావాలను ర్యాగింగ్ చేసే విద్యార్థులకు తెలియజేసి వారిలో మార్పు కోసం ప్రయత్నించాలన్నారు. ఎందరో అమాయక విద్యార్థులు ర్యాగింగ్ వల్ల తమ ఆత్మహత్య చేసుకుని వారి తల్లిదండ్రులకు వేదన మిగిల్చారని, అందుకు కారణమైన ర్యాగింగ్ కు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి నడుం బిగించి అంకితభావంతో ర్యాగింగ్ పై అవగాహన ప్రతి ఒక్కరికి కల్పించాలని అన్నారు.తోటి విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసే, వారి మనోభావాలను కించపరిచే, వారి భవిష్యత్తుపై ప్రభావం చూపే ర్యాగింగ్ మహమ్మారిని కళాశాల ప్రాంగణం నుంచి తరిమివేయాలన్నారు. పోలీసులు కళాశాలలోని విద్యార్థులలో మార్పు తీసుకురావాలనే సదుద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ పాల్వంచ, టౌన్ ఎస్ఐ సుమన్, జిల్లా షీ టీమ్స్ ఎస్సై రమాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : గుండాల సిఐ రవీందర్



**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –** విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని గుండాల సీఐ రవీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ర్యాగింగ్, గంజాయి, మద్యపానం, క్రమశిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు క్రమశిక్షణతో వింటూ ఉన్నత స్థానానికి ఎదగాలని, ర్యాగింగ్‌కు దూరం ఉండాలన్నారు. ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని, ర్యాగింగ్ కు పాల్పడితే విద్యార్థుల జీవితాలు అనవసరంగా నాశనం అవుతాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారని, వారి ఆశయాలను నెరవేర్చి స్కూల్ యాజమాన్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా అటువంటి వ్యక్తులు మీకు కనిపిస్తే వెంటనే ఉపాధ్యాయులకి, పోలీసు వారికి లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఎస్సై రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి యూనిఫామ్ ధరించి స్కూల్‌కి రావాలని, ఉపాధ్యాయులతో గౌరవంగా ప్రవర్తించాలని,అమ్మాయిల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మైనర్ విద్యార్థులు ఎవరైనా వాహనాలు నడిపితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై ఛార్జ్ షీట్ వేస్తాం

**–ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు అధ్యక్షతన సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సంస్థాగత విషయాలపై జరిగిన సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాపారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా తత్సారం చేస్తుందని, కేవలం మచ్చుకు ఏదో ఒకటి ,రెండు పథకాలు అవి కూడా ఆయా సంస్థలకు అప్పులు దేరుతూ పూర్తిగా ప్రజాపాలన గాలికొదిలీ సిందని, కాబట్టి సంవత్సర కాలంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండ గడుతూ , ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారీగా చార్జిషీట్ వేయనున్నామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం కోసం డిసెంబర్ నెలలో అనేక ఆందోళన కార్యక్రమాలు భారతీయ జనతా పార్టీ చేయనున్నదని వారన్నారు. కేవలం ప్రతిపక్షాల మీద దాడితో ఈ ప్రభుత్వం ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. అంతేగాక మూసీ నది ప్రక్షాళన పేరుతో ఎంతో విలువైన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు కబ్జా చేయాలనే కుట్ర



దాగిందని గ్రహించి మూసినది నిద్రకు భాజపా నాయకులు పూనుకున్నారన్నారు. హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. అంతేగాక ప్రస్తుతం జరుగుతున్న సమగ్ర సర్వే కేవలం రానున్న స్థానిక సంస్థల్లో వెనకబడిన తరగతుల వర్గాల ఓట్లు సంపాదించడానికి తప్ప వేరొకటి కాదన్నారు .కాబట్టి ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని తానిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ. వి .రమేష్ , జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు,సీనియర్ నాయకులు బాలకృష్ణ రెడ్డి , కృష్ణయ్య, మధుసూదన్ రావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటనపై ప్రజాసంఘాల నిరసన

## –పోలీసు నిర్భాంధాలు విడనాడాలి – సీపీఐ(ఎం)..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్21) తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలకు దౌర్జన్యాలకు ప్రభుత్వ ఇప్పటికైనా మేల్కొని ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో అభివృద్ధి కార్యక్రమాల్లో నిమగ్నమై పనిచేయాలని ఆయన హితవు పలికారు. ప్రభుత్వాలలో వ్యక్తులు వస్తుంటారు పోతుం టారు. ప్రజల సంక్షేమాన్ని మర్చిపోయినప్పుడు ప్రజలే తిరుగుబాటు చేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎప్పుడు సంసిద్ధులుగా ఉంటారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకొని మీరిచ్చిన హామీలను నెరవేర్చకపోతే మీకు ఇచ్చే అల్టిమేట్ ఎలా ఉంట ుందో తెలుసుకోవాలి.ప్రజల కోసమే మేము పని చేస్తున్నాం కమ్యూ నిస్టులు అంటే ఆషామాషీ కాదు ఎప్పుడు కూడా నిద్రలో కూడా ఉలికి పడేటట్టు పనిచేసే కమ్యూనిస్టు కార్యకర్తలు కాబట్టి ఇప్పటికైనా మీరు జాగ్రత్తలు వహించి ప్రజలకు సేవ చేయండి అభివృద్ధిని చేయడానికి ముందు ఉండండి ఇచ్చిన హామీలను నెరవేర్చండి అని కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు.లగచర్లలో ఫార్మాసిటీ కంపెనీ పేరుతో పేద రైతుల ను భయభ్రాంతులు చేసి భూములను లాక్కొవటానికి చేసే ప్రయత్నాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం



సింగరేణిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు .సింగరేణిలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వ్యవసాయకార్మిక సంఘం,ఆదివాసి గిరిజన సంఘం, తెలంగాణ గిరిజన సంఘం,సీఐటీయు,ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండ బోయిన నాగే శ్వరరావు మాట్లాడుతూ... పేద రైతులను వేధించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలే దన్నారు.ఫార్మసీటికి తమకు ఉన్న కొద్ది గొప్ప భూములను లాక్కొటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బాధితులు తీవ్రంగా ప్రతి ఘటి స్తున్నారన్నారు.ప్రభుత్వం భేషాజాలకు పోకు ండా బాధితులకు న్యాయం చేయాలని అక్రమ కేసులను ఎత్తివేయాలని,పోలీసు నిర్భాంధాలను తొలగించ ాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రవ ంలో రైతు సంఘం మండల కార్యదర్శి ముండ్ల ఏకాంబరం, మతెలంగాణ అటవీ ప్రాంత గిరిజన సం ఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, మైదాన ప్రాంత గిరిజన సం ఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్,ఐద్వా మండల కార ్యదర్శి కొండ బోయిన ఉమాపతి ,డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ధారావత్ వినోద్,నాయకులు పద్మ, ఉమా,బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర

## –రాష్ట్రంలో ప్రజాపాలన యేడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలను తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా నిర్వహించారు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ వి జయాలు ప్రజలకు వివరిం చేందు కు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే. తిరుమలా యపాలెం మండల పరిధిలోని,పలుగ్రామాలలో .ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీల ను వివరించేందుకు ప్రజాపాలన కళా యాత్ర నిర్వహించడం జరిగింది. ఉచిత కరెంటు ,మహిళలకు ఫ్రీ బస్సు ,500 కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ,తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరుపై కళాకారులచే తిరుమలాయపాలెం మండలం



లోని సుబ్లేడు,బచ్చోడు, కొక్కిరేణి. గ్రామా లలో ప్రజాపాలన కళాయాత్ర నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు చేపలమడుగు కోటేశ్వరరావు, కొమ్ము రమేష్, మునగాల వెంకటరత్నం, బీరెలి రమణ, బానోతు రవి, మేడ ముత్తయ్య. కళాకారులు పాల్గొని తమ ఆటపాట మాట నృత్యాలు మిమిక్రీ మ్యాజిక్ కళారూపాల ద్వారా గ్రామాలలో ప్రజలకు ప్రజా పాలన గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు గ్రామ ప్రజలు పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల ఫస్ట్ శ్రీ ఆదర్శ

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్ష చిం తకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. ఈ ప్రతిభా పరీక్షల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జక్కుల నవనీత్, తొమ్మిదవ తరగతి చదువుతున్న జక్కుల భాను ప్రసాద్, ఎనిమిదో తరగతి చదువుతున్న మందా నిరోషాలు ప్రథమ స్థానం సాధించారు. ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో చింతకాని హై స్కూల్ విద్యార్థులు ప్రథమస్థానం, తెలుగు మీడియం విభాగంలో పందిళ్ళపల్లి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. వీరికి చింతకాని ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు, చింతకాని, లచ్చగూడెం హై స్కూల్ హెచ్ఎంలు బీ.వీ. శర్మ , మహమ్మద్ హుస్సేన్, జన విజ్ఞాన వేదిక మండల బాధ్యులు ప్రవీణ్ , రాజయ్య, సీతారామారావు పాల్గొన్నారు.

# నిబంధనలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరకల్పిస్తు ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవ ాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా.నాగేశ్వరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండల కేంద్రంలో చింతపల్లి.ప్రసాద్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన మండలక మిటి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నున్నా మాట్లాడుతూ దళారీలు చేతిలో మోసపోకుండా ప్రభుత్వమే నేరుగా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయటం సంతోష కరమన్నారు.తేమ,తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరుకాలం కష్టపడే కోసం ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని డివ ాండ్ చేశారు.ఎన్నికల్లో ఈ రాష్ట్రప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెం టీలను అమలుచేయాలని,రెండు లక్షల వున్న రుణాన్ని మాపిచేస్తానన్న ప్రభుత ్వం సంపూర్ణంగా రుణమాఫీ కాలేదని రెండు లక్షల పై బడి వున్న రుణ పై మొత్తాన్ని చెల్లించాలన్న గుర్తు చేస్తూ చెల్లించుకొన్నట్టు వస్తున్న రైతు లకు ప్రభుత్వ వెంటనే రుణమాఫీ చెయాలని కోరారు.లగచర్లలో ప్రభ ుత్వ అధికారులపై జరిగిన సంఘటనల బాధాకరమని నిబంధ నలకు అనుగుణంగా వ్యహరిస్తు బహిరంగ మార్కెట్ రేట్ ఇచ్చి భూవి ుని కొన ుగోలు చేసి రైతు పక్షపాతిగా చెప్పుకొనే ప్రభుత్వం నిరూపించుకోవాల న్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య. వీర భద్రం,తాళ్లపల్లి. కృష్ణ,కొప్పుల .కృష్ణయ్య ,మండల కార్యదర్శి చేరుకు మల.కుటుంబరావు,తాత.పద్మ, దొడ్డపునేని.కృష్ణార్జున రావు, సరోజినీ, పుల్లూరి.వేంకటేశ్వర్లు,లింగాల.దానయ్యహరిచందుపాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...చంద్రశేఖర్ రావు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



చట్టల పై ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవదికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్ రావు అన్నారు. మండలంలోని చిన్నగోపతి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన్ మాట్లాడుతూ...ఎవరైనా తెలిసి తెలియక చేసిన తప్పులను కేసులు పెట్టుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవద్దని లోకల్ గానే పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని ,పరిష్కారం కానీ పక్షంలో లోక్ అదాలత్ ద్వారా పరిస్కరించుకోవ చ్చన్నారు.ఈ సదస్సులో సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి. శ్రీనివాసరావు, పారలీగల్ వాలంటీర్ కొవిన్ని.శంకర్ రావు,మాజీ ఎంపీటీసీ సభ్యులు బూర ప్రసాద్,సామాజిక సేవా కర్త పగడాల.నగేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**-ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ తక్షణం అమలు చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**-సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముందు ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్ లు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ప్రజా వ్యతిరేకమైన విధానాలు కొనసాగిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికారాన్ని చేపటాట్టడన్నారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల తోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజల ప్రజాస్వామిక హక్కులను పరిరక్షిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు రాష్ట్రంలో హక్కులను హరించి వేస్తున్నారన్నారు. ఎన్నికల వాగ్దానాల అమలులో భాగంగా రైతాంగానికి బ్యాంకులలో ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు మాఫీ చేయలేకపోయారన్నారు. రైతు భరోసా పథకాన్ని అటక ఎక్కించారన్నారు. రైతాంగాన్ని మాయమాటలతో మోసం చేసిన ప్రభుత్వాలు తమ మనుగడ కొనసాగించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమ పెన్షన్ పెంచుతారని ఆశతో సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న పెంచకుండా ఏదో చేశామని సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. విజయోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఈనాటికీ ఒక్కరికీ అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఒక కలగా మిగిలిపోయింది అన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు 1500 ఇస్తామని ఈనాటికి అమలు చేయలేదన్నారు. పెండింగ్ లో ఉన్న పోడు భూములన్నింటికీ పట్టాలిస్తామన్నారు కనీసం ఒక్క ఎకరాకు కూడా ఇవ్వలేకపోయారన్నారు. ధరణి పోర్టల్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు కూలీలకు 12000 భరోసా ఇస్తామని ఎక్కడ అమలు చేయలేకపోయారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానని ప్రకటించి కనీసం పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ అమలు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ సీనియర్ నాయకురాలు పరకాల లక్ష్మక్క, నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పాముల మోహన్ రావు, షేక్ సుబహాన్, వై జానకి, కిషన్, సంగక్క, పొట్లపల్లి ప్రసాద్, ఖాసీం ఖాన్, చిర్రా కృష్ణయ్య, శికారు శ్రీను, రాసబంటి రమేష్, చల్లా ఉపేందర్, జి మస్తాన్, భాను తదితరులు పాల్గొన్నారు.

# నేడు చింతకాని రానున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు......

**-ఇటీవల మరణించిన రైతు కుటుంబాలను పరామర్శించనున్న మాజీ మంత్రి....**

**-మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య కుటుంబాన్ని కలవనున్న మాజీమంత్రి....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



నేడు చింతకాని మండలం లోని ప్రొద్దుటూరు లచ్చగూడెం గ్రామాలలో మాజీ మంత్రి బీఆర్ఎస్ అధినేత తన్నీరు హరీష్ రావు పర్యటించను న్నారని బీఆర్ఎస్ పార్టీ చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు అన్నారు. ఇటీవల కాలంలో మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో మరణించిన భోజడ్ల ప్రభాకర్ లచ్చగూడెం గ్రామంలో విద్యుత్ షాక్ తో మరణించిన గూని ప్రసాద్ కుటుంబాన్ని ఆయన పరామర్శించనున్నారు. ఇరు కుటుంబాల సభ్యులతో మాట్లాడి ఓదార్చనున్నారు. అనంతరం లచ్చగూడెం గ్రామంలో కరెంట్ షాక్ తో మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ప్రభుత్వ సాయం అందించాలని పోరాడిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యను పోలీసులు అరెస్టు చేసిన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను అక్రమ అరెస్టులను ఎప్పటికప్పుడు ఎండ కడుతున్న పెంట్యాల పుల్లయ్య కుటుంబానికి అండగా మేమున్నామని భరోసానిచ్చేందుకు వస్తున్నారని టీఆర్ఎస్ నాయకులు తెలియజేశారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరీష్ రావు పర్యటన విజయవంతం చేయాలని అన్నారు.

# బి-ఫార్మసీ లో మొదటి సంవత్సర విద్యార్ధుల తరగతులు ప్రారంభం

**- ఓరియెంటేషన్ డే ప్రోగ్రాం**

**- ముఖ్యఅతిధిగా జే ఎన్ టి యు హెచ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జి.కృష్ణమోహన్ యం-ఫార్మసీ**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల లో గురువారం ఎమ్ సెట్ -2024 కౌన్సిలింగ్,మేనేజ్ మెంట్ ద్వారా బి-ఫార్మసీ లో అడ్మిషన్స్ పొందిన విద్యార్థినీ,విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ జే ఎన్ టి యు హెచ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జి.కృష్ణమోహన్ యం-ఫార్మసీ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ బీ-ఫార్మసీ విద్యకు ఉన్న ఔన్నత్యాన్ని వివరిస్తూ దేశ, విదేశాల్లో ఎందరో తమతమ నైపుణ్యాలు ప్రదర్శిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోగలిగారని అంతటి విద్య మీకు అందుబాటులో రావటం చాలా సంతోషదాయకమని చెప్పారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ , సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి. పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడితే ముందుగా వారికి తమ దీవెనలు ,కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తమ కళాశాలలో బీఫార్మసీ నాలుగు సంవత్సరాలు విజయవంతంగా ,మెరిట్ తో పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగం ఉందని విద్యార్థినీ,విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మరియు హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ సెక్రెటరీ %d% కస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థినీ,విద్యార్థులకు మెడికల్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించటం జరిగిందని చెప్పారు. ఈ విద్య సంవత్సరం నుంచి బి-ఫార్మసీ విద్యను విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ సంస్థ నుంచి ప్రారంభించి నూతన కళాశాల భవనమునకు గతంలోనే ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు, హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడింది అయితే శరవేగంతో నిర్మాణ పనులు జరుగుచున్నవని తెలియడానికి సంతోషిస్తున్నామని చెప్పారు. హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా.రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాలకు కావలసిన ఫార్మా, ఫార్మా కెమికల్స్, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ మరియు లైబ్రరీ బుక్స్ ఇప్పటికే అందుబాటులో తీసుకురావడం జరిగిందని చెప్పారు. కళాశాల పరీక్షల విభాగం ఇన్ చార్జి మిస్టర్ పి.నాగరాజు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ ఆర్ -22 రెగ్యులేషన్ తో ప్రారంభమయ్యే ఈ విద్య సంవత్సరం ప్రారంభమవుతుంది జెఎన్టీయూ కళాశాల వారి ఆదేశానుసారం 80% హాజరు మాండేటరీతో నడవడం జరుగుతుందని 8 సెమిస్టర్లు విధానంతో క్రెడిట్ పాయింట్స్ తో ఆమలవుతుందని చెప్పారు. అంతేకాకుండా మొదటి సంవత్సరం సెమిస్టర్(1-1,1-2)రెండవ సంవత్సరం సెమిస్టర్(2-1,2-2)అనిబ్యాక్లాగ్లు లేకుంటేనే మూడవ సంవత్సరంలోకి ప్రవేశ ఉంటుందని విద్యార్థినీ,విద్యార్థులకు కూలంకుషంగా వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు , కళాశాల సిబ్బంది ఫ్యాకల్టీ మెంబర్స్ నాన్ టీచింగ్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

# దిరిసెన చెట్టె కదా..ని చులకన వద్దు

**-దిరిసెన చెట్టు బంక.. లక్షల్లో ధర..**

**-బంకను సేకరిస్తున్న పొరుగు రాష్ట్రాల దళారీలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



దిరిసెన చెట్టు( లెబ్బియా లెబ్బక్ ) గ్రామ ప్రాంతాలలో, రోడ్డు కి ఇరువైపుల మనం అక్కడక్కడా చూస్తూనే ఉంటాం గమనిస్తూనే ఉంటాము. దిరిసెన చెట్టే కదా.. మాములు చెట్టే కదా... అని తక్కువ అంచనా వేయకండి... దిరిసెన చెట్టుతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని వాటి ఎండుకొమ్మల నుండి లభ్యమ య్యే బంక లక్షల ధర పలుకు తుందని తెలుస్తుంది. పొరుగు రాష్ట్రాలకు చెందిన కొందరు దిరిసెన బంకను సేకరించడం పెనుబల్లి మండలంలో తారసపడింది. వియ్యం బంజర గ్రామంలో జాతీయ రహదారి వెంబడి కొందరు దళారీలు దిరిసెన చెట్టు ఉన్న ప్రాంతాలను గుర్తించి వందల సంఖ్యలో కూలీల నియమించుకొని దిరిసెన బంక సేకరణ విస్తృతంగా సేకరిస్తున్నారు. ఆరుద్ర పురుగు రంగులో ఉండి వివిధ రకాల కాస్మోటిక్స్ లో ఈ బంక ఉపయోగ పడుతుందని పంక సేకరణ కూలీలు చెపుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఉపయోగిస్తున్న వివిధ రకాల తిలకాలు, ఫేస్ క్రీములు, లిప్స్టిక్ లలో ఈ బంకను వినియోగిస్తారని వారు తెలిపారు. సేకరించిన తెలిసిన చెట్టు కిలో బంకకు రూ.200 చొప్పున తమకు బంక కొనుగోలు చేస్తారని తెలిపారు. హైవే రోడ్డుపై 50 అడుగుల మేర ఉన్న దిరిసెన చెట్టుపై కూలీలు ఎండుకొమ్మలు విరిసే సమయంలో ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా బతుకు తెరువుకు తప్పడం లేదని అంటున్నారు. తమ ప్రాంతంలో కనీస కూలి కూడా లభించే పరిస్థితి లేదని పొట్టచేత పట్టుకుని బంక సేకరణకు బయలుదేరామని వలస కూలీలు తెలిపారు.

# గిరిజన రైతులు అంటే అధికారులకు చిన్న చూపా...!

**-దారి చూపకుంటే...50 ఎకరాలను తగలబెట్టుకుంటారు**

**-సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గిరిజన రైతులు అంటే అధికారులకు చిన్న చూపు ఉందని సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్ ఆరోపించారు. మండల కేంద్రం లోని స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్ లో గురువారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .మండలం లోని తిరుమలాపురం కు చెందిన గిరిజన సన్న.చిన్న కారు రైతులకు చెందిన 50 ఎకరాలకు సంబంధించిన దారి పంచాయతీ పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు.దీని వలన రెండు ఏళ్ల గా పంటలు సాగు చేయలేదని అన్నారు.ఈ ఏడాది సాగు చేసిన పంట తెచ్చుకునేందుకు వీలు లేకుండా కంచె ఏర్పాటు చేశారని అన్నారు.దారి పంచాయతీ పరిష్కారం చేయకపోవటం వలన 33 మంది గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం వరి కోత కు వచ్చిన పంట కోయకపోవడం వలన నేల రాలిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించడం లేదు కనుక గిరిజన రైతులు కంచెను తొలగించి పంటలు తెచ్చుకుంటారని అన్నారు. లేదా అదే పంటలు అక్కడే తగలబెట్టుకుంటారని హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకుంటే పంటను నాశనం చేసుకుంటారని అన్నారు.కలెక్టర్ చెప్పిన స్థానిక అధికారుల తీరు మారడం లేదని అన్నారు. గిరిజన రైతులకు సిపిఐ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# గిరిజనం కోసం బీఆర్ఎస్ రణం

**-కాంగ్రెస్ ప్రభుత్వం మొండి. వైఖరిని మానుకోవాలి**

**-లగచర్ల గిరిజనులకు సంఘీభావం**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

లగచర్లలో రైతులు అక్రమ అరెస్టు నిరసిస్తూ టిఆర్ఎస్ అధినేత పిలుపుమేరకు గురువారం మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే ర్యాలీకి తిరుమలయపాలెం నుంచి టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడుభాష బోయిన వీరన్న మాట్లాడుతూ అల్లుడి స్వలాభం కోసం సీఎం అమాయక గిరిజనుల భూములను ఫార్మా పేరుతో లాక్కోవడానికి చూస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుభాష బోయిన వీరన్న ఆరోపించారు. లంబాడీల భూముల జోలికొస్తే తిరగబడతాంబీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుభాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో గిరిజన మహిళలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెసకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రైవేట్ ఫార్మా కంపెనీలకు ధారాదత్తం చేయడానికి లగచర్లలోని 1,300 ఎకరాల గిరిజన భూములను లాక్కోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందన్నారు. గిరిజనులపై కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇకముందు గిరిజనుల భూముల జోలికోస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాష బోయిన వీరన్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కొండ బాల వెంకటేశ్వర్లు దేవరం దేవేందర్ రెడ్డి వంచర్ల సత్యనారాయణరెడ్డి బోడ మంచా నాయక్ ఆలస్యం నాగేశ్వరరావు గంట కృష్ణ పోలే పొంగు వెంకటేశ్వర్లు కొవ్వూరు సత్తిరెడ్డి పరికపల్లి చంద్రశేఖర్ పసలాది ముత్తయ్య యూత్ నాయకులు చామకూరి శరత్ దూదిమెట్ల శ్రీనివాస్ రేపాకుల రవి గుంటీ పుల్లయ్య పాల్గొన్నారు

# జీవీపీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా చెకుముకి టాలెంట్ టెస్ట్

**-సమాజాభివృద్ధికి మూఢనమ్మకాలు అవరోధం, -ఎంపీడీవో.ఎం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సమాజాభివృద్ధికి మూఢనమ్మకాలు తీవ్ర అవరోధంగా మారయని వాటిని పారద్రోయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో ఎం ఎర్రయ్య అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ కు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరై తమ ప్రతిభ సామర్థ్యాలను చూపించారు. ఈ పోటీలలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో ఇంగ్లీషు మీడియంలో జడ్.పి.హెచ్.ఎస్ ఆరెగూడెం ప్రథమ బహుమతి, నేలకొండపల్లి ప్రభుత్వ హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకోగా, తెలుగు మీడియంలో నేలకొండపల్లి ప్రభుత్వ హైస్కూల్ ప్రథమ బహుమతి సాధించాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ ప్రథమ బహుమతి, గౌతమ్ హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నాయి. గురుకుల పాఠశాల విభాగంలో నేలకొండపల్లి గురుకుల పాఠశాల ప్రథమ బహుమతి గెలుపొంది జిల్లా స్థాయి పోటీకి ఎంపిక అయ్యారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో ఎం ఎర్రయ్య బహుమతులను అందజేశారు అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలుతూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందిస్తూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కూడా సైన్స్ పట్ల అవగాహన పెంపొందించేలా పోటీ పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలనరసింహపురం పీ.జీ.హెచ్.ఎం కన్నెగంటి వెంకటయ్య,ఈవోఆర్డి శివ, జెవివి మండల అధ్యక్షులు చిట్ల భాస్కర్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు ఇనుముల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ మండలాధ్యక్షుడిగా రుద్రాక్ష నరసింహచారి



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**

తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడిగా రుద్రాక్ష నరసింహ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వివరాల్లోకెళితే విశ్వబ్రాహ్మణ సంఘ వ్యవస్థాపకులు బాజోజు శేషభూషణరావు ఆధ్వర్యంలో గురువారం మండల కమిటీ సమావేశం జరిగింది. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఆ సంఘ నూతన మండల అధ్యక్షుడిగా రుద్రాక్ష నరసింహ చారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణ,ఉపాధ్యక్షులు ఇందోజు రవి,కోశాధికారి గంటల వెంకటాచారి, జాయింట్ సెక్రెటరీ రుద్రాక్ష బ్రహ్మం,గౌరవ సలహాదారులు ఇందొజు బ్రహ్మయ్య,బండారు వీర బ్రహ్మచారి,ఉల్లి శ్రీనివాసరావు,మండల మహిళా అధ్యక్షురాలు తాటికొండ పద్మావతి,మహిళా కార్యదర్శి సునీత ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారికి ఘన సన్మానం నిర్వహించరూ.నూతన కమిటీ చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా యాదవ బంధుమిత్రుల కార్తీక వనసమారాధన

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఆదివారం 24-11-2024 న ఖమ్మం జిల్లా యాదవ బంధుమిత్రుల కార్తీక వనసమారాధన విజయవంతం చేయాలని "ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి" గ్రామంలోని . గోనె వెంకటనారాయణ ఇంటి వద్దమేకల మల్లిబాబు యాదవ్. చిత్తారు సింహాద్రి " ఆధ్వర్యంలో వనభోజన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం యాదవ సోదరులు మొర్రి మేకల నాగేశ్వరరావు , సోమన బోయిన లింగయ్య, బారి విజయ్ కుమార్,పొదిల సతీష్,మెండే వెంకటేష్,వాకదాని కన్నయ్య,పొదిల తిరపతి రావు,పలపాటి ఉపేందర్, సంకబుడ్డి లింగరాజు ఎనికే చందు, సోమనబోయిన దామోదర్, దొడ్డ వెంకటప్పయ్య, బొల్లం నాగయ్య,బొల్లి నరసింహారావు, పల్ల కాశయ్య వట్టె నాగేశ్వరరావు గొల్ల వీరభద్రం,బట్టు మల్లయ్య బుడంచర్ల కోటయ్య, మాలేపు కృష్ణ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఖమ్మం చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావు



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

రెండు రోజుల పర్యటన నిమిత్తం మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గురువారం రాత్రి ఖమ్మం చేరుకున్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇతర నాయకులు ఆయన ఘన స్వాగతం పలికారు. పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు సీనియర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఇతర నాయకులు ఉన్నారు

## కూలి లైన్ 23 వ వార్డు అంగన్వాడి సెంటర్‌లో అక్షరాభ్యాసాలు

### కౌన్సిలర్, సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాసరెడ్డి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)** – కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్ 7వ, నెంబర్ అంగన్వాడి సెంటర్లో వార్డు కౌన్సిలర్, సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు అక్షరాభ్యాసాలు చేపించారు. ఈ కార్యక్రమంలో పూజిత, రమేష్ దంపతుల కూతుళ్లు ఆద్య, నేత్రలకు, కీర్తిరెడ్డి తదితర చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించిన అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. అంగన్వాడి సెంటర్స్‌లో చిన్నారులకు, పిల్లలకు బాలింతలైన తల్లులకు, గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఆహారం సక్రమంగా అందించాలని తెలిపారు. అన్ని సెంటర్స్‌లో పరిశుభ్రతను పాటించాలని, పిల్లలు అందర్నీ సొంత బిడ్డలుగా చూసుకుంటూ వారికి మంచి బుద్ధులు నేర్పించాలని అంగన్వాడీ టీచర్స్‌కు సూచించారు. కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టులోనే అనేక మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ బెస్ట్ సెంటర్‌గా అధికారుల నుండి అనేక సార్లు అవార్డులు స్వీకరించిన 7వ నెంబర్ అంగన్వాడి టీచర్ ప్రసన్నలక్ష్మిని వార్డు కౌన్సిలర్, పిల్లల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శారద, వార్డు పెద్దలు, మహిళ సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న కొత్తగూడెం బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో వనసమారాధన

### ఎస్.వి.రమణ మూర్తి



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 24 న కొత్తగూడెం రైటర్ బస్తీలో గల శ్రీ గణేశ దేవాలయంలో కొత్తగూడెం బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక వనమారాధన మహోత్సవాన్ని బ్రాహ్మణులంతా కుటుంభ సమేతంగా హాజరు కావాల్సిందిగా ఆ సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమారాధన మహోత్సవంలో హనుమాన్ చాలీసా పారాయణం, రుద్రాభిషేకం, దాత్రీపూజ, గోపూజ, శ్రీలలిత సహస్ర నామ స్తోత్ర పారాయణ, బాల బాలికలకు, స్త్రీ లకు మ్యూజికల్ చైర్స్ పోటీ నిర్వహించి బహుమతి ప్రధానం చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెంలోని యావత్తు బ్రాహ్మణ సమాజం తప్పక సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమైఖ్య అధ్యక్షులు ఎస్.యు.బి. శర్మ, ట్రెజరర్ ఉమా మహేశ్వర రావు, రాంప్రసాద్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సోదరుడు వాల్య అకాల మరణం

### పార్థివాదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వెంకటరెడ్డి





**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు మాలోత్ వాల్య అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి కారుకొండ రామవరం వెళ్లి వాల్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. వాల్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను వెంకటరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలొ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, ధరావత్ రాంబాబు, రిటైర్డ్ ఏ ఎస్సై బానోత్ హత్తిరామ్, రామకృష్ణ నాయుడు, వందనపు సత్యనారాయణ, మండల నాయకులు ఎమ్మెల్యే సోదరుడు వాల్యకు నివాళులర్పించారు.

## మండల కేంద్రాలలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)** – పత్తి పంట అధికంగా పండుతున్న మండలాల్లో తక్షణమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి పంట చేతికొచ్చి నెలరోజులు దాటుతున్నప్పటికీ సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయటంలో మార్కెటింగ్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అధికంగా పత్తి వండుతున్న జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న ఉప మార్కెట్ యార్డును శాశ్వత వ్యవసాయ మార్కెట్‌గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కొత్తగూడెం మార్కెట్ కు అనుసంధానంగా సుజాతనగర్‌లో కూడా ఉప మార్కెట్ యార్డును ఏర్పాటు చేసి రైతులకు మేలు జరిగే విధంగా వ్యవసాయ శాఖ చూడాలని కోరారు. జిల్లాలో ప్రధానంగా జూలూరుపాడు సుజాతనగర్ చంద్రుగొండ టేకులపల్లి గుండాల ఆళ్లపల్లి, పాల్వంచ ములకలపల్లి దమ్మపేట, తదితర మండల కేంద్రాల్లో, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్, చర్ల వ్యవసాయ మార్కెట్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర పాలకుల కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2024 ,2025 సంవత్సరానికి 5 .35 శాతం పెంచి వరి క్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని, రైతుల డిమాండ్ ప్రకారం పంటల పెట్టుబడి ఖర్చు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని రాజు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చేముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారం వచ్చిన తర్వాత రైతులందరికీ రుణమాఫీ చేయలేదని, రైతులందరికీ పూర్తిగా రుణమాఫీ చేయాలని రాజు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నవంబర్ 26 న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఎస్‌కేయం కార్మిక సంఘాలు పిలుపునిచ్చారని, వారి ఆందోళనలకు తమ పార్టీ పూర్తిగా మద్దతు ఇచ్చినట్లు రాజు తెలిపారు. ఈ మావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎస్.కె.యాకూబ్ షావలి, ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, కల్లూరి కిషోర్, ఎం.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లను బలోపేతం చేయాలి





### ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి

### పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి, పిఓడబ్ల్యు రాష్ట్ర మాజీ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్, చంద్ర

**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)** – పిఓడబ్ల్యు, పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రుని బలోపేతం చేయాలని, ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని తదితర డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి లలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనవసరమైన ఆపరేషన్లు, అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు. ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పెద ,మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలం అవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, గుండాల మండల అధ్యక్ష, కార్యదర్శులు వూకే శ్రావణ్, పూనెం మంగయ్య. పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క,డివిజన్ నాయకురాలు బి.వెంకటక్క, పివైఎల్ మండల నాయకులు ధారావత్ మోహన్, పూనెం కృష్ణ, గట్టి సురేష్, కొమరం సమ్మయ్య, కల్తీ సుదర్శన్, వజ్జ ధర్మరాజు, తారావత్ సురేష్,నునావత్ శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మెన్స్ సెలూన్ ను ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)** – మండల కేంద్రం చంద్రుగొండ క్రాస్ రోడ్డులొ వెంకట్స్ న్యూ లుక్ మెన్స్ హేర్ సెలూన్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సెలూన్ ప్రొప్రైటర్ మల్లేల వెంకటరమణ నాయిబ్రాహ్మణ వృత్తిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియచేసారు. సెలూన్ ప్రొఫెసర్ వెంకటరమణ మాట్లాడుతూ తమ వద్ద వివాహాది శుభకార్యాలకు మగవారికి ఫేషియల్,హెయిర్ స్ట్రైట్ లింగ్, యువతకు,పెద్దలకు అన్ని రకాల హెయిర్ కటింగ్ అందంగా చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేషాద్రి సీతారాములు, సత్యనారాయణ, కళ్యాణ్, దుర్గా, నున్నా విజయ్, గార్లపాటి వెంకటి,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీలైన్ పాఠశాలలో చెకుముకి మండల స్థాయి పరీక్ష

**రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు**

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)** – జనవిజ్ఞాన వేదిక కొత్తగూడెం మండల స్థాయి చెకుముకి సంబురాలు (పరీక్షలు) గవర్నమెంట్ హైస్కూల్ కూలిలైన్‌లో గురువారం ప్రధానోపాధ్యాయులు యస్.లాల్‌సింగ్ అధ్యక్షత వహించగా రుక్మాంగధర్ భండారి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ మండల స్థాయి పరీక్షలలో 14 స్కూళ్ళ నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుక్మాంగధర్ మాట్లాడుతూ మానవ జీవితానికి సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని అందుకు జనవిజ్ఞాన వేదిక బాగా కృషి చేస్తున్నదన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి జనవిజ్ఞాన వేదిక ఎంతో దోహదం చేస్తుందన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మానవ జీవితంలో సైన్స్ ఎంతో ప్రాధాన్య మైనదని సైన్స్ ద్వారానే మనం ఎన్నో విజయాలు సాధించామని తెలియజేశారు. ప్రభుత్వ స్కూల్స్ విభాగంలో ప్రధమ బహుమతి సెయింట్ మేరీ స్కూల్ కు రాగా ద్వితీయ



బహుమతి సింగరేణి హైస్కూల్ విద్యార్థులు సాధించారు. ప్రైవేట్ స్కూల్స్ విభాగంలో మానస స్కూల్ విద్యార్థులు ప్రధమ బహుమతి సాధించగా ద్వితీయ బహుమతి శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు సాధించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో ు+ ుఔఖ= జీజ (+×=ాూ) వారు ప్రధమ బహుమతి సాధించారు. తెలుగు మీడియం స్కూల్స్ విభాగంలో మొదటి బహుమతి సెయింట్ ఆంద్రూస్ హైస్కూల్ వారు సాధించగా, ద్వితీయ బహుమతి సింగరేణి హైస్కూల్ సాధించారు. విద్యార్థులందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. జాతీయ గీతంతో కార్యక్రమం ముగించారు.

# మాలల సింహ గర్జనను జయప్రదం చేద్దాం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – హలో మాల, చలో హైదరాబాద్" నినాదంతో డిసెంబర్ 1న జింఖానా మైదానంలో జరగబోయే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాలల ఇల్లందు డివిజన్ అధ్యక్షులు కాలే పుల్లయ్య పిలుపునిచ్చారు. సులానగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల ఐక్యత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జై భీమ్‌అంటూ నినాదాలు చేశారు. అన్ని గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా ఈ సభలో పాల్గొనేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. వాల్ పోస్టర్స్,కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఉండేటి బసవయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్,అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్, రాసమళ్ళ నరసయ్య, కొట్టే సురేష్, కుమ్మరి గురవయ్య, ఉండేటి ధర్మరాజు, మాలప్రోలు రవి, కొప్పుల శ్రీరాములు, కొప్పుల సురేష్ బాబు, జంగం భూషణం,గుంటి భాస్కర్, రసమళ్ళ రవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

**ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య పరీక్షల సౌకర్యాలు కల్పించాలి**

**ప్రవేట్ కార్పరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి**

**పేషంట్లను ప్రవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించే పీఆర్ఓ సిస్టంను అరికట్టాలి**

**ప్రవేట్ డయోగ్రానస్టిక్ సెంటర్లు ప్రభుత్వం నియంత్రించాలి..**

**టెస్టులు మందుల పేరుతో ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్న ప్రవేట్ ఆసుపత్రులలు**

**వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**పి ఓ డబ్ల్యు పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కచ్చల కల్పన..**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాచలం పట్టణంలో పిఓడబ్ల్యూ, పివైఎల్ సంఘాల వాల్ పోస్టర్ ను పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ పి వై ఎల్ జిల్లా కార్యదర్శి పచ్చల కల్పన మాట్లాడారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు వైద్య సిబ్బందిని వెంటనే క్రికెట్ మెంట్ చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి లో మీరు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉన్నప్పటికీ ఉన్నటువంటి వైద్యులు సమయనికి రసుకుండ వైద్యం పట్ల నిర్లక్ష్యం చేస్తూ సొంత క్లినిక్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఆస్పత్రిలో పనిచేసే ఆయాలకు కాంట్రాక్ట్ వర్కర్లకు సకాలంలో జీతాలు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సరిగా లేకపోవడం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు సౌకర్యాలు లేవని బయట ప్రవేట్ హాస్పిటల్ కు పంపిస్తున్నారని, పేద ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఏజెన్సీలో పేదవారు ప్రభుత్వ ఆసుపత్రి పై ఆధారపడి ఉంటారని వీరికి వైద్యం సకాలంలో అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వమే



ఆదుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ , మందులు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ హాస్పటల్ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీ తో వైద్య సేవలు అందించాలని ప్రజెంట్ గా ఉన్న అటువంటి వైద్యులు పేదలకు వైద్యం చేయడంలో దృష్టి సారించాలని వారు పేర్కొన్నారు. ప్రవేట్ ఆసుపత్రులలో అమాయక గిరిజనుల ఆరోగ్య అవసరాలను బట్టి అధిక ఫీజులు వసూలు చేస్తూ జలగలాగా ప్రైవేట్ హాస్పిటల్ డబ్బు గుంజుతున్నారని అన్నారు.. ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రులకు కొమ్ము ప్రభుత్వ అధికారుల అండతోనే ప్రైవేటు ఆసుపత్రులు అత్యధిక పేజీలతో దోపిడీ చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలోకి రిఫర్ చేస్తూ ఆర్థిక సంబంధాలు పెట్టుకొని ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైద్యుల్ని గుర్తించి డి ఎం అండ్ హెచ్ ఓ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రవేట్ ఆసుపత్రులకు ప్రజలు వెళ్ళినప్పుడు టెస్టులు మందుల పేర్లతో ఇస్తారాజ్యంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని,టెస్టులు ధరల చూచి ని బోర్డుపై ప్రకటించాలని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రవేట్ మెడికల్ మాఫీ అని అరికట్టాలని వారి అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. దాసరి సాయన్న, కుమారి, ఎస్.కె మైమదా, కృష్ణవేణి, షకీరా ,శాంత, పిరుదోజి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల పథాకాలను వెంటనే అమలు చేయాలి




**కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రైతుబంధు పథకం వర్తింపచేయాలి.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతునేని సుదర్శన్ డిమాండ్**

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**– ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో సిపిఎం 9వ మండల మహాసభ లో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాల రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఆర్ఎస్ఎస్ మతపరమైన దాడులకు పాల్పడుతుందన్నారు. దేశంలో ఒకే ఎన్నికతో కేంద్ర ప్రభుత్వం ముందు అడుగులు వెస్తుందని ఒకే ఎన్నిక రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ అక్కుపత్రాలు ఇచ్చిన పోడు భూములకు బోరు కరెంటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ పోడు భూములకు హద్దులు నిర్ణయించి అక్కుపత్రాలు మంజూరు చేయాలని, రైతులకు కూలీలకు రైతుబంధు పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, కాసాని ఐలయ్య,సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్, సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, బి చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్,బి చిరంజీవి, మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, వెంకటరత్నం, గౌరీ నాగేశ్వరరావు, వూకంటి రవికుమార్, పోడియం వెంకటేశ్వర్లు, గొగ్గల ఆదినారాయణ, నిమ్మల మధు, మలోతు రావూజ, మంచాల సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి





**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాజు**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రాంగణాన్ని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సందర్శించారు. ఈ ప్రాంగణంలో గల పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడమే కాకుండా కార్యాలయం ఆవరణం బయట ఉన్న ఆటో స్టాండ్, పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు తొలగించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ జి రజినీకాంత్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లు ఇల్లందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమాజంలో సంభవిస్తున్న అంటు వ్యాధులను నిర్మూలించాలనే ప్రధాన లక్ష్యంతో అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇది ప్రజల్లోనూ విద్యార్థుల్లోనూ అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి నాగేశ్వరరావు మాట్లాడుతూ మన కుటుంబము మన చుట్టూ ఉన్న ప్రాంతమంతా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలని లేనియెడల ప్రతి ఒక్కరు కొత్త వ్యాధులకు బలి కావాల్సి వస్తుందని కాబట్టి పరిసర పరిసరాల పైన ప్రతి ఒక్కరికి కనీస అవగాహన అవసరమని ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ జి శేఖర్ మాట్లాడుతూ వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వల్ల రోజురోజుకు కొత్త వ్యాధులు మానవులను తీవ్ర అనారోగ్యానికి గురిచేస్తున్నాయని , కావున ప్లాస్టిక్ సంచల్లో ఆహార పదార్థాలను తీసుకోరాదని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉండాలని తెలియజేశారు.

# బిసి రిజర్వేషన్ అయితే.. గ్రామపంచాయతీ సర్పంచ్ రేసులో రొయ్యల కుమార్..?..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో దమ్మపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ పోటీకి రోజు రోజు కు ఆశ వాహులు పెరుగుతున్నారు. యస్ సి, రిజర్వేషన్ గతంలోనే ముగియడంతో ప్రస్తుతం యస్‌టీ రిజర్వేషన్ కొనసాగుతుండగా జరగబోయే పంచాయితీ ఎన్నికలకు బీసి రిజర్వేషన్ అవుతుందనే ఆశలో చాలా మంది యువకులు, బీ సి కులాలకు చెందిన కొందరు సీనియర్ నాయకులు సర్పంచ్ కుర్చీ పై ఆశ గా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే బీసీ వర్గానికి చెందిన స్థానిక యువకుడు, ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు రొయ్యల కుమార్ గ్రామపంచాయతీ సర్పంచ్ పోటీకి రంగం సిద్ధం చేస్తున్నట్లుగా సమాచారం. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులుతో మంచి సత్సంబంధాలు కలిగిన కుమార్ కు వారి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పట్టణ ప్రజలలో గుర్తింపు కలిగిన రొయ్యల కుమార్ కు సంబంధించిన సామాజిక వర్గంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ పడితే ఇంట గెలిచి..రచ్చ గెలవాలనే చందంగా విజయం వరిస్తుందని కొంతమంది యువకుల అభిప్రాయం. ఎటువంటి రాజకీయాలు తెలియని వారిని గ్రామ పంచాయతీ పీఠంపై కూర్చోబెట్టడం కంటే.. ప్రజలతో సత్సంబంధాలు కలిగి.. ప్రజా సమస్యల పరిష్కారానికి నడుం బిగించే యువకులకు అవకాశం ఇవ్వటం ఉత్తమం అని సీనియర్ రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలపై దృష్టి సారిస్తే నూతన సంవత్సర ప్రారంభంలోనే పంచాయతీ పీఠాలపై నూతన సర్పంచులు కొలువుతీరుతారని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

# సీ.ఎం.పి.ఎఫ్,చిట్టీలలో జమైన ఖాతాకు సంబంధించి తేడాను పరిష్కరించండి

### ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం ఏరియాలోని కార్మికుల సీ.ఎం.పి.ఎఫ్, చిట్టీలలో జమైన ఖాతాకు సంబంధించి తేడాను తెలియజేయాల్సిందిగా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ గురువారం సీ.ఎం.పీ.ఎఫ్, కమిషనర్ కనకమ్మను కోరారు. ఈ సందర్భంగా అయన వ టా ట్లా డు తూ సీ.ఎం.పి.ఎఫ్, చిట్టీలలో జమైన ఖాతాకు సంబంధించి తేడాను కమిషనర్ వివరించడం జరిగిందని తెలిపారు. సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో 2021-2022 మార్చి వరకు జమైన సి.ఎం.పి.ఎఫ్, పై 8% వడ్డీ ఇచ్చేవారు, ఇప్పుడు 2022-2023 నుండి కేంద్ర ప్రభుత్వం సీ.ఎం.పి.ఎఫ్ పై వడ్డీ తగ్గడంతో 2023 లో జమ అయిన సీ.ఎం. పి.ఎఫ్ ఖాతా 7.8% మాత్రమే ఇవ్వడం జరుగుతుందని సిబ్బంది తెలిపారు. కావున సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో తేడా జరిగిందన్నారు. ఈ తేడాలను ఉద్యోగులకు తెలియ చేయాలనీ ఐఎన్టియుసి యూనియన్ ద్వారా జీ.ఎం, సి.యం.పి.ఫ్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు.

# తల్లిదండ్రుల మరణంతో అనాథలైన కిరణ్మై, సాయిరాజ్

### ఉద్యమకారుల బిడ్డలని ప్రభుత్వం ఆదుకోవాలి

### సంతాప సభలో యాకుబ్ షావలి



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు మృతుడు బండి పుష్పరాజ్ అతని భార్య చనిపోవడంతో అనాథలైన వారి పిల్లలైనా కిరణ్ మై ని సాయి రాజును రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడు బండి పుష్పరాజ్ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెలలో తల్లి, ఈ నెలలో తండ్రి చనిపోవడంతో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న బండి కిరణ్మయి, ఆరవ తరగతి చదువుతున్న సాయిరాజ్ అనాథలు అయ్యారు. ఇల్లందు పట్టణంలోని సబ్ జైల్ బస్తీలో నివాసం ఉంటున్న బండి పుష్పరాజ్ (డిష్ రాజు)భార్య ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న నేపథ్యంలో షుగర్ వ్యాధి తీవ్రతమై ఆమె గత నెలలో అ నా రో గ్య ం తో మరణించింది. ఈనెలలో ఇటీవల బండి పుష్ప రాజ్ అనారోగ్యంతో ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందారు. ఇక మిగిలిన నానమ్మ అనారోగ్య పరిస్థితులలో కొట్టుమిట్టాడుతోంది. సొంత ఇల్లు లేని పరిస్థితిలో అద్దె ఇంట్లో ఉంటున్న అనాథగ మిగిలిన ఆ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ పలువురు విశన్న



వదనంలో మునిగిపోయారు. గతంలో బండి పుష్పరాజ్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం పువ్వెత్తున జరుగుతున్న పోరాటంలో ఇల్లందులోని గోవింద్ సెంటర్ లో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం మీద నిరసన చేసిన వ్యక్తి బండి పుష్పరాజ్ అని పలువురు కొనియాడారు. ఈ సందర్భంలో పోలీసులు ఆయనను జైల్లో సైతం పెట్టిన చరిత్ర ఉంది. తను నివాసం ఉంటున్న సబ్ జైలు బస్తీ లోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్కు చేదోడు వాదోడుగా ఉంటూ వారిచ్చిన పైకంతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ బస్తీ వాసుల సమస్యలను పట్టించుకొని పరిష్కారం కోసం కృషి చేసేవాడని సంతాప సభలో పలువురు పే ర్కొ న్నా ర ు . ఇట్లాంటి పరిస్థితి ఉన్న ఆ కు ట ు ం బ ం లో అనాథలైన ఆ బిడ్డలను ప్రభుత్వం ఆదుకొని మంచి చదువు, భోజన వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



బండి రమేష్ ఫైల్ ఫోటో

# హనుమాన్ సేన ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షదారులకు అన్న ప్రసాదం ఏర్పాటు



ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద భజన సంకీర్తన కార్యక్రమం





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని హనుమాన్ సేన ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ, అలాగే ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఘనంగా భజన సంకీర్తన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు అయ్యప్ప దీక్ష దారులు శ్రీ హరిహరసత అయ్యప్ప స్వామి విగ్రహాన్ని రామాలయం నుండి ఊరేగింపుగా సంకీర్తనలు చేస్తూ ఆంజనేయ స్వామి విగ్రహం వరకు మేళ తాళాలు నడుమ తీసుకురావడం జరిగింది. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాలు గురు స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి అయ్యప్ప భజన సంకీర్తనలతో గ్రామస్తులు తరించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని హనుమాన్ సేన యువకులు యాసారపు కళ్యాణ్, పానుగంటి సతీష్, బూరుగడ్డ వెంకటేశ్వర్లు, సంకా కిరణ్, తులం నాగరాజు, దీకొండ గణేష్, శంకర భక్తుల హరిబాబు, భోగి సర్వేశ్, గుండెబోయిన రామకృష్ణ, సర్వ సంపత్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ శ్రీ హనుమాన్ సన్నిధిలో అయ్యప్ప దీక్ష దారులకు అన్నప్రసాద వితరణ చేయడం ఆ భగవంతుడు కల్పించిన అదృష్టమని అన్నారు. హనుమాన్ సేన ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మునుముందు మరెన్నో నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష దారులతో పాటు గ్రామ పెద్దలు అబ్బు నాగేశ్వరరావు, గౌరిశెట్టి శ్రీనివాసరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, బూరుగడ్డ రాములు, గౌరిశెట్టి శేఖర్ రావు, సంక ప్రభాకర్ రావు, సిరి నోముల శ్రీనివాస్, వజ్రేశ్వరరావు, తెలాని శ్రీను, నరెడ్ల వెంకన్న, నరెడ్ల శ్రీనివాస్, నరెడ్ల రాంబాబు, సిరినోముల సతీష్, నరేష్, ప్రవీణ్, శోభన్, సత్యరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ రూరల్,సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని , కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అదేవిధంగా కార్తీకమాసమును పురస్కరించుకొని దేవస్థానంలో గల శివలింగమునకు ఉదయం "మహన్యాస పూర్వక రుద్రాభిషేకం" దేవస్థాన వేదపండితులు, అర్చకులచే నిర్వహించారు. ఈ



సందర్భంగా శ్రీ స్వామివారికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకు అండగా సంయుక్త కిసాన్ మోర్చా

### నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

### గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల అమలు చేయాలి

### 26న కలెక్టరేట్ల ముట్టడిల విజయవంతం చేయ్యాలి

### కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** –నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు పేర్కొన్నారు. గురువారం కొత్తగూడెంలోని స్థానిక శేషగిరి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల జాయింట్ ప్లాట్ ఫామ్ గా ఏర్పడి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల రైతు నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు.బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని చెప్పారు. ఆహారము ఆరోగ్యము విద్య ఉపాధి ఉద్యోగం వంటి ప్రధాన హక్కులను కేంద్ర ప్రభుత్వం తమ జాబితా నుంచే తొలగించిందన్నారు. 13 నెలలపాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమం ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 23న కొత్తగూడెం పట్టణంలో బైకు ర్యాలీ, 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, రైతు సంఘాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, బి ప్రసాద్, యాకూబ్ షా వలి, సారంగపాణి, రామ్ సింగ్, వీరన్న, మల్లికార్జున్, ఊక్లా, రామ్మూర్తి, నాయుని రాజు, కల్లూరి కిషోర్, దుబ్బాకుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

### నరసింహారావు స్వామి 18వ పడి సందర్భంగా మహా పడిపూజ

### మల్లికార్జున గురుస్వామి పర్యవేక్షణలో నిర్వహణ





**జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)**– మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి నరసింహారావు(గురుస్వామి) అయ్యప్ప మాల 18వ పడి సందర్భంగా మహా పడిపూజ మహోత్సవాన్ని గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెంగన్నపాలెం గ్రామం శ్రీ లక్ష్మీనరసింహ హోటల్ వద్ద గల ప్రదేశంలో 18 మెట్ల ను ఏర్పాటు చేసిన సెట్టింగ్ కు కళ్ళు మెరిమెట్లు గొలిపే విద్యుత్ అలంకరణ చేసారు. అయ్యప్ప స్వామి ఇతర దేవతామూర్తుల రూపాలను విద్యుత్ దీపాలతో తయారు చేశారు.ఈ పడిపూజ కార్యక్రమానికి మల్లికార్జున గురు స్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. 18 మెట్లకు దీపాలను వెలిగించి మహాపడి మహోత్సవ పూజలను ప్రారంభించారు. కోదాడ కు చెందిన భాస్కర్ స్వామి బృందంతో అయ్యప్ప స్వామి పాటలు,భజన భక్తులను పరవశింపజేశాయి.మండల పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు,అయ్యప్ప భక్తులు ఈ మహా పడిపూజ కార్యక్రమంలొ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం మహా పడిపూజ లో పాల్గొన్న అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు నరసింహారావు స్వామి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కులం పేరిట దూషించి దాడి చేశారు – బరగడి శ్యామ్





చంపేస్తా అంటూ మాపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)**– తనను, తన స్నేహితులను కులం పేరుతో దూషించి దాడి చేసిన కల్లూరి కూమార్, మిరియాల రాజేష్, ఉప్పరబోయిన చిన్న లింగయ్య, మద్దెనాల బిక్ష పై ఫిర్యాదు చేసినట్లు బాధితుడు బరగడి శ్యామ్ తెలిపారు. సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన బరగడి శ్యామ్ బుధవారం రాత్రి 10 గంటల సమయంలో రామవరంలోని మిత్రుడు కల్లూరి సంపత్ ను కలిసేందుకు వి. వంశీ, దారా కళ్యాణ్, నార్సింగి పెద్దిరాజు, కసనబోయిన రామ్మూర్తి లతో కలిసి వెళ్లగా అక్కడే ఉన్న కల్లూరి కూమార్, మిరియాల రాజేష్, ఉప్పరబోయిన చిన్న లింగయ్య, మద్దెనాల బిక్ష అడ్డుకుని కులం పేరుతో ఇష్టం వచ్చినట్లు తిడుతూ, నానా దుర్భాషలాడుతు దాడి చేశారన్నారు. ఇక్కడికి రావద్దని చెప్పిన మా మాటకు వినకుండా మళ్ళీ వచ్చార్రా అంటూ కల్లూరి కుమార్ ఇనుప పైపుతో ఇష్టారీతిన కొట్టడంతో రామ్మూర్తి ముక్కుకు తీవ్రంగా గాయం అయిందని, పెద్దిరాజుకు చేతికి, వంశీ, కళ్యాణ్, తో పాటు తనకు గాయలయ్యాయని తన స్నేహితులను తీసుకోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినట్టు తెలిపారు. కాగా కసనబోయిన రామ్మూర్తి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెప్పారని, తనను కులం పేరుతో దూషిస్తూ తనపై, తన స్నేహితులపై చంపేస్తా అంటూ దాడి చేశారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ టూటౌన్ ఎస్.హెచ్.ఓ కు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్యామ్ తెలిపారు.

# సీ.ఎం.పీ.ఎఫ్, లో జమ ఖాతాలో తేడాను పరిష్కరించండి

### ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కోత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** – కోత్తగూడెం ఏరియాలో సీ.ఎం.పి.ఎఫ్, చిట్టిలలో సీ.ఎం.పీ.ఎఫ్, లో జమైన ఖాతాకు సంబంధించి తేడాను కార్మికులకు తెలియజేయాల్సిందిగా జి.ఎం కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కలిసి వారికి మెమొరాండం అందజేశారు.అనంతరం రజాక్ మాట్లాడుతూ సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో 2021-2022 మార్చి లో జమ చేసిన ఎండింగ్ ఖాతాకు 2022-2023 స్టార్టింగ్ ఖాతకు రూ 7 వేల నుండి రూ 10వేల వరకు తేడా కనబడడంతో కార్మికులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. కావున సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో జరిగిన ఈ తేడాలను సరి చేయాలనీ జీఎం ను కోరినట్లు తెలిపారు. స్వానుకూలంగా స్పందించిన జిఎం వెంటనే పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి తెలియజేస్తూ ,త్వరగా దీనిపై వివరణ ఇస్తామని తెలిపినట్లు తెలిపారు.

# ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 , 17 రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఎంపికలు



**కొత్తగూడెంఅర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )**– మున్సిపాలిటీపరిధిలోని ప్రగతి మైదానంలో ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14,17 బాలురు, బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ సెలక్షన్ గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి, సెక్రటరీ ఆర్ రాజేంద్రప్రసాద్, కోశాధికారి కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆదినారాయణ మరియు బాక్సింగ్ సెక్రటరీ రమేష్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నరేష్ కుమార్, బాక్సింగ్ కోచ్ తో పాటుగా అండర్ 14 17 బాక్సింగ్ క్రీడాకారులు నేలకొండపల్లి చర్ల పాల్వంచ భద్రాచలం అశ్వరావుపేట ఇల్లందు,కొత్తగూడెం నుండి పాల్గొనడం జరిగినది.